

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల అందజేత

16లో...


కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 31, మే 2025 16 పేజీలు


# అంతా.. కల్తీ మయం

## జోరుగా ఆహార పదార్థాల కల్తీ

2లో..







- నిబంధనలు పాటించని నిర్వాహకులు
- ఆహార కల్తీ తో అనారోగ్యానికి గురి అవుతున్న వినియోగదారులు
- తనిఖీలు చేయని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- ఫిర్యాదులు చేస్తేనే తనిఖీలు..
- కేసులు నమోదు ఫలితం శూన్యం
- వచ్చారు వెళ్లారు తనిఖీల పేర్లతో వసూళ్లు
- వినియోగదారులు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయని ఫుడ్ సేఫ్టీ అధికారి నీ
- ప్రజారోగ్యంతో చెలగాటం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** సమాజంలో నేడు చిన్న పెద్ద తేడా లేకుండా చిరుతిండ్లకు అలవాటు పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఇదే అదునుగా కొందరు వ్యాపారులు ఎలాంటి ప్రభుత్వా నిబంధనలు పాటించకుండా ఆహారం నాణ్యత లోపాలతో తయారు చేయడం కల్తీ ఆహారపార్థాలు వాడడం శుభ్రత పాటించకపోవడం తో ప్రజల అనారోగ్యం పాలు కావడం,వ్యాపారులు నిర్వాహకులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ న్న ప్పటికి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పది రోజుల క్రితం ఓ బెకరితో పాటు, నాలుగు రోజుల క్రితం ఓ టిఫిన్ సెంటర్ లో నాణ్యత లోపాలతో ఆహార పదార్థాలు తయారు చేయగా వాటిని కొనుగోలు చేసి తిన్నా అనంతరం వాంతులు విరేచనాలతో ఆసుపత్రుల పాలైన సంఘటన అందరికీ తెలిసిందే.

జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాలలో హోటల్లు టిఫిన్ సెంటర్లు బిర్యాని సెంటర్లు ఉడిపి హోటల్లు బేకరీలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కర్రీ పాయింట్లు, ఫుడ్ కోర్టులు రెస్టారెంట్లు, ఐస్ క్రీమ్ పార్లర్ లు ఇలా అనేక ఆహా ర పదార్థాలు విక్రయించే హోటల్లు టిఫిన్ సెంటర్లు ఉన్నాయి. కాగా రోజురోజుకు కల్తీ పదార్థాల తయారీ ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు వ్యాపారులు ,నిర్వహణతో కుమ్మకై



# వేములవాడ రాజన్న గోశాలలో కోడెల.. మృత్యువాత

8లో...

- -ఆందోళన వ్యక్తం చేస్తున్న భక్తులు
- -పరిమితికి మించి గోశాలలో కోడెలు
- -అధికారుల నిరక్ష్యం తోనే కోడెలు మృత్యువాత పడుతున్నాయని భక్తుల ఆరోపణ

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త :** వేములవాడ తిప్పాపూర్ లో ఉన్న రాజన్న గోశాలలో పెద్ద ఎత్తున కోడెలు మృతి చెందడం పట్ల రాజన్న భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గురువారం మృతిచెందిన కోడెలను అర్ధరాత్రి మూల వాగులో ఎవరికి తెలియకుండా గోశాల సిబ్బంది ఖననం చేశారు. కోడె మొక్కు ద్వారా ఆలయానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్న కోడెలను కాపాడాల్సిన ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదు దేశంలో ఎక్కడా లేని విధంగా వేములవాడ రాజన్న ఆలయంలో శివుని వాహనం నందిని దేవుడిలా కొలుస్తూ మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీ వేములవాడ రాజన్న ఆలయంలో ఉంది. ప్రస్తుతం వేములవాడ రాజన్న ఆలయ అధికారుల నిరక్ష్యంతో శివుని వాహనమైన కోడె మృత్యు ఘోషతో విలవిలలాడుతోంది.



2లో...

# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**జూన్ 3 నుంచి మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

భూ భారతి చట్టం కింద ప్రజల నుంచి వచ్చే భూ సమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లో అవినీతికి ఆస్కారం ఉండవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ సదస్సుల నిర్వహణపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎలిగేడు మండలం పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలంలో అధికంగా సేత్వార్లో సమస్య ఉందని, వీటిన్ని క్షేత్రస్థాయిలో

# అంతా కల్తీ మయం

**(మొదటి పేజీ తరువాయి..)**

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.. ఆహార భద్రత పై కరువైన నియంత్రణ....ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే విధంగా అనేక ప్రాంతాలో ఆహార కల్తీ యథేచ్చగా సాగుతోంది. జిల్లాలోనిపలు హోటళ్లతో పాటు బేకరీలు, రెస్టారెంట్లు, బార్లు,ఐస్ పార్లర్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, బిర్యాని సెంటర్లో టిఫిన్ సెంటర్లు తదితర వాటిలలో నిబంధనలు పాటించకుండా పదార్థాలు నకిలీ వాడడం వంటనూనె కల్తీ వాడడం కొన్ని ప్రాంతాలలో ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికారులు నామమాత్రంగా వెళ్లి తనిఖీలు చేయడం మమ అనిపించుకొని వెళ్లిపోవడం జరుగుతుంది. కేసులు నమోదు చేయడం కొద్ది గొప్పో ఫైన్ వేయడం తో వారి ఇష్టం వచ్చినట్లు ఆహార పదార్థాలు తయారు చేస్తూ ప్రజాభాగ్యాన్ని దెబ్బతీస్తున్నారు.!! వ్యాపారులు, నిర్వాహకులు వారిష్టారాజ్యం....జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న హోటళ్లు,రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు వినియోగదారులకు విక్రయించడం, నిర్వాహకులది ఇష్టారాజ్యంగా మారింది.అనుమతులు లేకుండానే నిర్వహణ... వివిధ వ్యాపారాలు ఏర్పాటు.చేయాలంటే ఫుడ్ సేఫ్టీ ఆథారిటీ ఆఫ్ ఇండియాలైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. లైసెన్స్ లేకపోతేతనిఖీల్లో దొరికినప్పుడు సెక్షన్ 63 ప్రకారం ఫుడ్సేఫ్టీ కమిషన్ ద్వారా క్రిమినల్ కేసులు నమోదుచేస్తారు. నేరం రుజువైతే ఆరు నెలల జైలు శిక్షతోపాటు ఐదు లక్షల రూపాయల జరిమానా విధించేఅవకాశాలున్నాయి. కానీ జిల్లాలో అనేక ప్రాంతాలలో ఎ లాంటి అనుమతి పత్రాలు లేకుండానే నిబంధనలను పాటించకుండానే హోటల్ లో టిఫిన్ సెంటర్లు బిర్యాని సెంటర్లు తదితర వాటిని నిర్వహిస్తున్నట్లు పలువు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆహారపదార్థాల్లో పకృతి సిద్ధమైన రంగులే వాడాలి.... ఆహార పదార్థాల్లో టేస్టింగ్సాల్ట్ వాడకూడదు. రోజువారీ వాడే ఉప్పునే వాడాలి.కానీ ఈ నిబంధనలను బిర్యానీ సెంటర్ల వారుపాటించడం లేదనే పలువురు పేర్కొంటున్నారు.. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని నిర్వాహకులు.....నిబంధనల ప్రకారం అన్ని రకాల హోటళ్లలోలోపలిభాగం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.డ్రైనేజి వసతి బాగుండాలి. వంట వండే వ్యక్తి వడ్డించే వ్యక్తులకు సంబంధిత హోటల్ యజమాని డాక్టర్సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి చాలాచోట్ల అమలు కావడం లేదు. పెద్ద హోటళ్లు, కొన్నిరెస్టారెంట్లు మినహా మిగితా వాటిల్లో పరిశుభ్రపాటించడం లేదు. భోజనం, టిఫిన్ల తయారీకినాసిరకం సరకులు, కూరగాయలు వాడుతున్నారు.మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రీజ్ లో ఉంచి మరుసటి రోజు రెండో రోజు వినియోగిస్తున్నారు. దీంతో వినియోగదారులు ఆరపదార్థాలు కల్తీ కావడంతో వాంతులు విరోచనాలతో ఆసుపత్రుల పాలై అనారోగ్యం పాలవుతూ, ఆర్థికంగా నష్టపోతున్నారు. మాంసం , చేపలు చికెన్ సైతం ఫ్రిజ్లో ఉంచి వండుతున్నార ఆ్నరోపణలున్నాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్లు పలుమార్లు తనిఖీలు చేసినప్పుడు ఫ్రిజ్ లో ఆహారపార్థాలు కూళ్లి పోయినవి దొరకడం గమనార్హం ..అధికశాతం రోడ్డుసైడ్వ్యాపారాలు మురుగు కాలువలు, చెత్త కుప్పల పన్క నిర్వహిస్తున్నా అడిగే నాథుడు కరువయ్యారు.జిల్లాలో సుమారు 2500 వరకు హోటళ్ళు టిఫిన్ సెంటర్లు బిర్యాని సెంటర్లుజిల్లాలో చిన్నా పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, స్టాల్స్, నూడుల్స్ షాపులు అన్ని కలుపుకుని2500 పైగా ఉన్నాయి. ఒక్క జగిత్యాపట్టణంలోని చిన్నా పెద్ద కలుపుకొని సుమారు 350దాకా ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీ సంవత్సరం కోర్లాపాయల వ్యాపారం జరుగుతోంది. ఈ వ్యాపాసంస్థల ను సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి తనిఖీలు చేయకపోవడం నెలలో ఒకటి రెండు ఫిర్యాదులు వస్తేనే తనిఖీలు చేయడం కేసులు పెట్టడం తోపాటు ఒకరోజు సీజ్ చేయడం రెండో రోజు యధావిధిగానే వ్యాపార నిర్వహించడంతో ఫిర్యాదు చేసిన వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పలువురు ఫిర్యాదు చేయగా ఆహార పదార్థాలు ల్యాబ్ పరీక్షకు పంపించగా వాటి రిపోర్టులు రాకపోవడం నెలలు గడిచిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తో వ్యాపారులు సంబంధిత అధికారులు ఒకటై అమ్యామ్యాలు తీసుకొని కేసులు నీరు కారుస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న చిన్న మత్యరగతి హోటళ్లలో 30శాతానికి మించి అనుమతులు అనుమతులు లేకుండానే నిర్వహించినప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.పాలల్లో కల్తీఇబ్బందులు పడుతున్న వినియోగదారులు...పాలల్లో చిక్కదనం కోసం నాసి రకం పాల పౌడర్లు, యూరియా, పిండి,నూనె, నీళ్లు కలిపి విక్రయిస్తుండగా జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఓ వ్యక్తి పట్టుబడి కేసు నమోదైన విషయం తెలిసిందే ఇప్పటికి ఆ రిపోర్టు రాకపోవడం గమనార్హం.వంట నూనెలు కల్తీ, మాంసాహారం నిలువ... వంటనూనెను జంతువు కళేబరానుంచి సేకరించిన ఎముకల బట్టీల్లో అత్యధిక ఉష్ణోగ్రతపై మరిగించి తీసిద్రావణాన్ని వంటనూనెలో కలిపి విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఎన్నో ఉన్నాయి. దీంతో అనేక జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్లు తదితర అనారోగ్య బారిన పాడే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి.ఆరోగ్యకరమైన జంతువు మాంసాన్ని 24 గంటలలోపే వినియోగించాలి. చాలాహోటళ్లలో చనిపోయిన జంతువుల మాంసాన్ని ఎక్కువకాలం నిల్వ ఉంచిమాంసాన్ని విక్రయిస్తున్నారు. చికెన్, మటన్ బిర్యానీలు, తందూరి చికెన్లలోకస్టమర్లను ఆకట్టుకునేందుకు ఎక్కువగా హానికర రంగులు వాడుతున్నారు.నిషేధానికి గురైన క్యాట్పిష్లను సైతం పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నారఆ్నరోపణలున్నాయి. .ఆహారాన్ని వండే సమయంలోనూ వండిన నూనెను మళ్లీమళ్లీ కాచి వండుతున్నారు. దీంతో క్యాన్సర్, అల్సర్లు వచ్చే ప్రమాదం ఎంతగానో ఉందిఅన్ని రకాల పండ్లను ఆకర్షణీయంగా కనిపించేందుకు కార్బైడ్తో హానికారరంగులు, జిగురు యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. దీంతో కాలేయ సమస్యలు,కడుపునొప్పి, నిద్రలేమి, కంటి సమస్యలు కిడ్నీ వంటి, కీళ్ల నొప్పులు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలను ప్రకారం..ఆహారానికి సంబంధించిన అన్ని వ్యాపారాలకు ఆహార పరిరక్షణ, నాణ్యప్రమాణాల సంస్థ లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ శాఖ సూచించేనియమ నిబంధనలను వ్యాపారులు తప్పకుండా పాటించాలి. అలాపాటించని వ్యాపారులపై కేసులు పెట్టాలి. ఆహారాన్ని శాంపిల్గా తీసిల్యాబు కు పంపించి, అందులో ఆహారం కల్తీ అయినట్లు తేలితే నిబంధనప్రకారం చర్యలు తీసుకోవాలి. జిల్లాలో హారపదార్థాలను ల్యాబ్ పరీక్షకి పంపించగా ఇప్పటివరకు పలు షాంపిల్ల రిపోర్ట్ లు రాకపోవడం గమనార్హం. కల్తీ వ్యాపారాలు... అనేక రకాలుగా, కల్తీ నాణ్యత లోపాలతో ఆహారపార్థాలు తయారుచేసి విక్రయించి నిర్వహులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. జిల్లాలో హోటల్లు బిర్యాని సెంటర్లు టిఫిన్ సెంటర్లు ఐస్క్రీమ్ సెంటర్లు కర్రీ పాయింట్లు తదితర వాటిని తప్పనిసరిగా తనిఖీలు చేయాల్సి ఉండగా సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు ఫిర్యాదు చేస్తేనే తప్ప తదితర వాటిని తనిఖీలు చేయడం లేదు. దీంతో వ్యాపారులు, నిర్వాహకులు వారి ఇష్ట రాజ్యంగా కల్తీలు చేయడంతో పాటు నాణ్యతలేని ఆహార పదార్థాలను విక్రయించడం శుభ్రత పాటించకపోవడంతో వినియోగదారులు అనారోగ్యాలకు గురవుతున్నారు.ఫోన్ లిఫ్ట్ చేయని ఫుడ్ సేఫ్టీ అధికారి..ఆహారం కల్తీ జరిగి సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారికి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదనిపలువు బాధితులు పేర్కొంటున్నారు. ఆహారం కల్తీ జరిగిన వినియోగదారులు ఫుడ్ సేఫ్టీ అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ హోటల్లకు రావడం కేసు నమోదు చేయడం ఒక రోజు సేజ్ చేయడం మామా అనిపించుకొని పోవడమే తప్ప జిల్లాలో గట్టి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఫిర్యాదుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులు పత్యేక చొరవ తీసుకొని జిల్లాలో ఆహార పదార్థాలు కల్తీ చేయడంతో పాటు శుభ్రత పార్టీ చని హో టర్లు టిఫిన్ సెంటర్లు బిర్యాని సెంటర్లు తదితర వాటిని ప్రభుత్వం నిబంధనల ప్రకారం సిజ్ చేసి కేసులు నమోదు చేయాలని ప్రజారోగ్యాన్ని కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయమై జగిత్యాల జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూషను వివరణ కోరడానికి ఫోన్ చేయగా ఫోను లిఫ్ట్ చేయలేదు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

**అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతున్నదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ 16వ వార్డులో శుక్ర వారం సీఎస్ఐ చర్చిలో 5లక్షలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించి, 25వ వార్డులో 8లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో అత్యదిక నిధులు జగిత్యాల మున్సిపల్ కు తీసుకురావడం జరిగింది జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా. 16వ వార్డులో దాదాపు 2.5 కోట్ల,25వార్డులో 2కోట్ల పనులు చేయటం జరిగింది.అభివృద్ధి సంక్షేమం లో తెలంగాణ దేశానికి ఆదర్శం..రాష్ట్రం లో ఎక్కడాలేని విధంగా 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం తో పేదల సొంతింటి కల సాకారం అయింది.అర్హుల అందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు... జగిత్యాల పట్టణం లో 18వేల ఇండ్లకు ఉచిత కరెంట్ఉచిత బస్,200యూనిట్ల ఉచిత కరెంట్,కళ్యాణ లక్ష్మి, సన్న బియ్యం పంపిణీ,రాజీవ్ యువ వికాసం,14జోన్ల లో 126 సర్వే నంబర్ లను మార్చడం ద్వారా చట్టబద్ధ అనుమతులు వస్తున్నాయి.బీట్ బజార్ మార్కెట్ అతి త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు.ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి..ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టడం వల్ల రానున్న వర్షాకాలం లో కొన్ని వార్డులు జలమయం అయ్యే అవకాశం ఉందని,ప్రజల సహ కారం తోనే పట్టణం అభివృద్ధి సాధ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం,కూతురు రాజేష్, కుసరి అనిల్, ఆరుముల్ల నర్సమ్మ,కోరే గంగ మల్లు ,రాజకుమార్,దీని వరుణ్ళ్ల లు శరన్, అనిల్,గుమ్ముల అంజయ్యా,కోటేశ్వర రావు,శివనూరి రాకేష్,కొలగాని సత్యం,పెద్దింటి రాజు, దుమాల రాజ్ కుమార్, గంగారాం ,సున ంద్, స్టీవెన్ పుత్రయ, దయానంద్, సురేందర్ విజయరాజ్ కనకరాజు మోజేష్, ఆరిఫ్,రవి శంకర్,పోతునుక మహేష్, గట్టురాజు, అభి,రవి, క్రాంతి, నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**


పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. సేత్వార్లో లో విస్తీర్ణం ఎక్కువకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా మిగిలిన మండలాల్లో కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. జూన్ 3 నుంచి జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని, రెవెన్యూ సదస్సులు ముగిసే నాటికి సేత్వార్లో సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అన్నారు. సాదా బైనామా కేసులు గతంలో 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తాయని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోకుండా కొత్తగా సాదా బైనమా దరఖాస్తులు వస్తే తీసుకోవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం నిబంధనల మేరకు పనిచేయాలని ఎక్కడ అక్రమాలకు అవినీతికి పాల్పడడానికి వీలు లేదని, ఎవరైనా అధికారులు అవినీతి చేస్తున్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. తహసిల్దార్ వద్ద పెండిరగ్ రేషన్ కార్డు దరఖాస్తులను అర్హత మేరకు పరిష్కరించి లబ్ధిదారులకు మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య , సురేష్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తససిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మంత్రి శ్రీధర్ బాబుది ప్రధాన పాత్ర

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మంత్రి శ్రీధర్ బాబుది ప్రధాన పాత్ర పోషించారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్ లో శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ పరిశ్రమలు వాణిజ్యం మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ తదితర నాయకులు పాల్గొన్నారు...



# గల్ఫ్ కార్మికుల కోసం ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు

**- గల్ఫ్ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా రేవంత్ రెడ్డి సర్కారు**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- ఖతార్‌లోని లేబర్ క్యాంప్‌లను సందర్శించిన ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త:



సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. గల్ ్ఫ కార్మికులకు ఎల్లప్పుడూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఖతార్ వెళ్లి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ శుక్రవారం ఖతర్‌లోని లేబర్ క్యాంప్‌లను సందర్శిస్తూ లేబర్ల బాధలు, కష్టాలు తెలుసుకొని వారికి ఆత్మ స్థైర్యాన్ని, మనోనిబ్బరాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్‌లో మరణించిన కార్మిక కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రవాసి ప్రజావాణి, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రాధాన్యత, గల ్ఫ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన గల్ఫ్ అడ్వైజరీ కమిటీ గురించి వివరిసస్తూ వారు ఇచ్చిన సూచనలు విని ఇంకా చేయాల్సిన విషయాలను సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ ఇప్పుడు పెట్టబోయే సమావేశంలో చర్చించి దాన్ని ప్రభుత్వ హయాంలో అమలుచేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్‌లో పని చేసే ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిళ్ల రవి గౌడ్, టిపిసిసి ఖతర్ కన్వీనర్ నిజామోద్దీన్ ఖాజా, తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఫౌండర్ మెంబర్లు శంకర్ గౌడ్, ఎల్లన్న తాళ్లపల్లి, వెంకటేష్, ఎల్లన్న మండపల్లి, గడ్డి రాజు, చింతకుంట మహేందర్, సౌదీ నుంచి తేలు నరేష్, భూమేష్, నాగేష్, శేఖర్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ట్రాలీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని కునారం గ్రామానికి చెందిన ఎండి అక్రమ్27 కాల్వ మండల కేంద్రంలో ఆటో మెకానిక్ వర్క్ చేస్తుంటాడు. శుక్రవారం పనులు ముగించుకొని తన ద్విచక్ర వాహనం ద్వారా ఎండి అక్రమ్ తన స్వగ్రామమైన కూనారం వెళ్తుండగా గంగారం గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనమునకు ఎదురుగా వస్తున్న ట్రాలీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న ఎండి అక్రమ్ తలకు చేతులకు గాయాలతో పాటు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఎండి అక్రమ్ కు భార్య సమీరా బేగం, తల్లిదండ్రులు అక్బర్ రేష్మ బేగం మృతి చెందిన తన కొడుకుని చూసి రోదిస్తున్న తీరు పలువురు హృదయాలను కలిసి వేసింది. సంఘటన స్థలాన్ని ఎస్సై వెంకటేష్ పరిశీలించి మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ తరలించారు. ట్రాలీని పోలీస్ స్టేషన్ తరలించి ట్రాలీ నడుపుతున్న డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిపి

**బాధితుల పట్ల మర్యాదగా మెలగాలి :డిసిపి పి.కరుణాకర్**

ఓదెల ప్రభాతవార్త:





ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్ ఆకస్మిక తనిఖీ చేసిన ఈ సంద ర్భంగా డిసిపి ముందుగా పోలీస్ స్టేషన్ పరిస రాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలిం చారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసు కొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరిం చాలని సిబ్బందికి సూచించారు స్టేషన్ పరిధిలో విధులు నిర్వహి స్తున్న పోలీస్ అధికారుల, సిబ్బంది వివరాలను డిసిపి కరుణాకర్ ఎస్ఐ దీకొండ రమేష్ ను అడిగి తెలుసు కొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్య ధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పని తీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమ యాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని డిసిపి అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటినారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ఎస్ఐ దీకొండ రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మహిళను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదు

**- 2000 రూపాయల జరిమానా**

**- నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు**

**-జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెంగలాపూర్ గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని మహిళ యొక్క మృతదేహం కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మొదటగా గుర్తుతెలియని మహిళా అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.దర్యాప్తులో భాగంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్షి ్మ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంఘటన స్థలం లో దొరికిన ఆధారాలు ఒక పర్సు అందులో గల పాన్ బ్రోకెర్ యొక్క అడ్రస్ ద్వారా దర్యాప్తు ప్రారంభించగా సదరు మహిళ హైదరాబాద్ కు చెందిన మంద స్వప్న 29 సంవత్సరాలు కూలి పనులు చేస్తు జీవిస్తుండేది. తన యొక్క భర్త 14 సం, క్రితం తనని విడిచి పెట్టి పొయినాడు. 2018 అక్టోబర్ 19 న రాత్రి సమయం లో మంద స్వప్న జగిత్యాల దగ్గర గల లక్షి ్మపూర్ గ్రామానికి తను ప్రేమించిన వ్యక్తి అయిన నక్క వంశీ పెల్లి చేసుకుందాం రమ్మని అంటున్నాడు అని కాలనీ వాళ్ళకు చెప్పి వెళ్ళడం జరిగింది. ఆమె ఇంటి న్నుడి వెళ్ళేటపుడు నీలి మరియు గోధుమ రంగు టాపు మరియు నీలి రంగు ప్యాంటు, నీలి రంగు మరియు గోదుమ రంగు గల దానిపై పూలు కలిగిన చున్ని వెసుకుని వెళ్ళినది. ఆమె లక్షీ ్మ పూర్ వెళ్ళడానికి డబ్బులు లేకుంటే తన దగ్గర ఉన్న వెండి వస్తువుని పాన్ బ్రోకెర్ వద్ద తాకట్టు పెట్టి వచ్చిన రూపాయలతో వెల్లిపొయినదని కాలనీ కాలనీ వాళ్ళు చెప్పిన ఆధారాలతో నిందితుడు నక్క వంశీని వయస్సు 24 సంవత్సరాలు లక్షీ ్మపూర్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లి కార్జున్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితుడు నక్క వంశీ 24 కి జీవిత ఖైదీలతో పాటు 2000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.ఇట్టి కేస్ లో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష ్యలను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ,ఇట్టి శిక్ష లు పడటానిక కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మలికార్జున్ అదేవిధంగా పోలీస్ శాఖ తరఫున ఇట్టి నేరపరిశోధన అధికరులైన ధర్మపురి సి.ఐ లు లక్షీ ్మ బాబు,కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్.ఐ జి.శ్రీకాంత్, ఎం కిరణ్ కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పొలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు.

# రాజన్న ఆలయ గోశాలలో కోడెల మృతి పై స్పందించిన కలెక్టర్

**-కోడెలకు మెరుగైన వైద్యం అందించాలని**

**పశు వైద్యా బృందాన్ని పంపిన కలెక్టర్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో ఉన్న రాజన్న ఆలయ గోశాలలో 8 కోడెలు మృతి చెందిన సంఘటనపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించారు. సిరిసిల్ల పశు వైద్య బృందం లోని ఐదుగురు డాక్టర్లు హుటాహుటిన వేములవాడ గోశాలకు వెళ్లి పరిస్థితి సమీక్షి ంచాలనీ ఆదేశించారు.

ఈ సందర్భంగా డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ, తిప్పాపురం గోశాలలో కెపాసిటీకి మించి ఉండడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, గోశాలలో సరైన డ్రైనేజీ లేకపోవడం, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గోశాల మొత్తం బురద మయంగా మారి కోడెల తొక్కి సలాటలో మరణిస్తున్నాయని, గోశాలలో సరైన మ్యాన్ పవర్ కూడా లేకపోవడం కూడా కారణమన్నారు. పరిస్థితిని పూర్తి పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇవ్వన్నట్లు డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు.

# ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




జిడికె 11వ గనిలోని 4 సిమ్ నుండి 3 సిమ్ వరకు కొత్త మ్యాన్ రైడిరగ్ ్చెర్ లిఫ్ట్ సిస్టంను ఏర్పాటు చేసేందుకు 200 మీటర్ల టన్నెల్ ప్లాన్ ప్రకారం సర్వే చేసి, తదనగుణంగా కనెక్షన్ చేసేందుకు సెంట్రల్ ్లెన్, గ్రేడ్ ్లెన్ ఇచ్చి కనెక్షన్ చేసినందుకు ఉద్యోగులను అభినందిస్తూ గని మేనేజర్ మల్లేశం, డివైఎస్ఎస్ఓవై హనుమండ్లు శుక్రవారం ప్రశంసా పత్రాలను అందజేశారు. సర్వేయర్ ఎ.గణేష్, ్చెన్ మెన్‌లు టి.వెంకట రెడ్డి, పి.కనకయ్య, అసిస్టెంట్ ్చెన్ మెన్‌లు జె.సమ్మయ్య, జె.శ్రీనివాస్, సర్వే మజ్దూర్‌లు జె.గజేందర్, ఎం.రాజమోళిలకు ప్రశంస పత్రాలను అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలలో సేఫ్టీ అధికారి ఎం.మల్లేశం, సర్వే అధికారి ఆర్.దామోదర్, ఇతర అధికారులు, సర్వే సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భవానీ పంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో ముందుగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు శ్రీధర్‌బాబు పురస్కారం అవార్డులను అందజేశారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, జక్కుల దామోదర్ రావు, సాగంటి శంకర్, తిరుపతి రెడ్డి, దేవనపల్లి చక్రపాణి, యాదగిరి తిరుపతి, అనుము రాములు, కేశవులు, మెతుకు అవినాష్, అప్సర్, మహేష్, కుమార్, రాకేష్, సునీత, సాంబయ్య తదితరులున్నారు.





# కోరుట్ల వార్త

# గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ సర్కార్

## ఖతార్‌లోని లేబర్ క్యాంప్‌లను సందర్శించిన ప్రభుత్వ విప్

మేడిపల్లి, ప్రభాతవార్త:

గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఖతార్ దేశానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెళ్లగా ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ శుక్రవారం ఖతర్ లోని లేబర్ క్యాంప్ లను సందర్శిస్తూ లేబర్ల బాధలు, కష్టాలు తెలుసుకొని వారికి ఆత్మ స్థైర్యాన్ని, మనో నిబ్బరాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను గల్ఫ్ కార్మికులకు వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ లో మరణించిన కార్మిక కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేసియా, ప్రవాసి ప్రజా వాణి, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రాధాన్యత, గల్ఫ్ సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన గల్ఫ్ అడ్వైజరీ కమిటీ గురించి వివరిస్తూ వారు ఇచ్చిన సూచనలు విని ఇంకా చేయాల్సిన విషయాలను రేవంత్ రెడ్డి తో మాట్లాడి గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ ఇప్పుడు పెట్టబోయే సమావేశం లో చర్చించి దాన్ని ప్రభుత్వ హయంలో అమలు చేసే విధంగా చూస్తానన్నారు. గల్ఫ్ లో పనిచేసే ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిళ్ళ రవి గౌడ్, టీపీసీసీ ఖతర్ కన్వీనర్ నిజామోద్దీన్ ఖాజా, తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఫౌండర్ మెంబర్లు శంకర్ గౌడ్, ఎల్లన్న తల్లపెల్లి, వెంకటేష్, ఎల్లన్న మండపెల్లి, గడ్డి రాజు, చింతకుంట మహేందర్, సాది దేశ నాయకులు తెలు నరేష్, భూమేష్, నాగేష్, శేఖర్ పాల్గొన్నారు..



## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

కథలాపూర్-ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో శుక్రవారం , మండల కేంద్రంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 14రకాల పంటలకు మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తూ, నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు, పెట్టుబడి పెట్టిన ప్రతి రైతుకు 50శాతం లాభాలు వచ్చే విదంగా, ప్రణాళికతో ఈ మద్దతు ధరలు పెంచడాన్ని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ,సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరావు,గంధారి శ్రీనివాస్,పిడుగు ఆనంద్ రెడ్డి, కంటే రాజం,బండ అంజయ్య,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,గడ్డం జీవన్ రెడ్డి, కాసోజీ ప్రతాప్,మల్యాల శ్రీకర్, నరేష్, నరేందర్, గంగామల్లయ్య, ప్రసాద్, లింగమూర్తి,సాయిరెడ్డి, రాజేష్, భూమయ్య, మహేష్, జెలందర్, శేఖర్, సాంతారం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు కొక్కుల శాంత పార్టీ శ్రేణులకు, ప్రజా సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాలుగవ మహాసభల సందర్భంగా ఆహ్వాన సంఘ సమావేశం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి ప్రభాకర్ భవన్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం నేతలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్లో ఆవిర్భవించిందని, బ్రిటిష్ వలసవాదుల నుండి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని కీలక భూమిక పోషించిందన్నారు. పెట్టుబడి ఈ విధానానికి వర్గ దోపిడీకి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిం చిందన్నారు. కార్మిక, కర్షక, ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. సిపిఐ ఆర్భవించి 100 సంవత్సరాల్లోకి అడుగు పెట్టింది దేశం అంతా సంవత్సరం పాటు ఉత్సవాలు నిర్వహించు కుంటున్నా మన్నారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం నవాబుల పాలనకు సమర గీతం పాడెందుకు దున్నేవానికి భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వం పోవాలని వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సిపిఐ నాయకత్వం వహించిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహాసభలు నిర్వహించుకుంటున్నామని, ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా సిపిఐ నాలుగవ మహాసభ జూన్ 13న జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో ర్యాలీ మహాసభ జరుగుతుందన్నారు. ఈ మహాసభకు కామ్రేడ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనం నేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి హాజరవుతున్నారని, ఈ మహాసభకు వ్యాపార, వాణిజ్య వర్గాల వారంతా ఆర్థిక సహాయం సహకారాలు అందించగలరని సిపిఐ జిల్లా పార్టీ పక్షాన కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి వెన్న సురేష్, కోశాధికారి ఎండి ముక్రం, మాజీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఏద్దండి భూమయ్య, సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, మేడిపల్లి మండల సిపిఐ కార్యదర్శి మునుగోరి హనుమంతు, ఏఐటీయూసీ జిల్లా నేతలు సుతారి రాములు, మోలానా, ఎండి ముక్రం, ఐరుగురాల భూమేశ్వర్, వెన్న మహేష్, విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర జిల్లా నేతలు ఎండి అక్రమ్, ఎండి సమీర్,ఎండి ఉస్మాన్, కోరు కంటి శ్రీనివాస్, కోరుట్ల సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్నం రాధా, తిప్పర్తి రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## భూసారం పెంచి కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



భూసారం పెంచి కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ప్రొఫెసర్ సైద నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శేష లు అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, చెట్లను పెంచడం, పర్యావరణాన్ని కాపాడటం వంటి అంశాల మీద అవగాహన కల్పించారు. వరి, మొక్కజొన్న, పంటలే కాకుండా పామయిల్ పంటలు వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట పంటలు సాగుచేసి భుసారం పెంచుకోవాలన్నారు. పంట మార్పిడి చేయడం వలన పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా ఎలా కాపాడవచ్చో వివరించారు. యూరియా వాడకం తగ్గించలేని యెడల పురుగులు తెగుళ్ల ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యం తో పాటు పెట్టుబడులు పెరుగుతాయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ. వి. మంజుల, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో జీలుగా విత్తనాల కొరత లేదు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

కోరుట్ల మండలంలో జీలుగా విత్తనాల కొరత లేదని ఏవో నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకోరుట్ల మండలానికి ఈ నెల 28న 666 బస్తాల రాయితీ జీలుగా విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేసిందని, ఈ నెల 29 న ఉదయం నుండి ఆన్లైన్ పద్ధతి ద్వారా 251 బస్తాలు రైతులకు వ్యవసాయ శాఖ అందించారన్నారు. మిగిలిన 415 బస్తాలు కోరుట్ల మండల రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగు అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్, మండల వ్యవసాయ అధికారి నాగమణి పచ్చిరొట్ట విత్తనాల సరఫరా కేంద్రాలను సందర్శించి అమ్మకాలను పరిశీలించారు.




## వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త :



వయోవృద్దులను వేధిస్తే ఆర్డీవో జీవాకర్ రెడ్డి ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ కార్యవర్గ ప్రతి నిధులు నూతనంగా కోరుట్ల మండల తహశీల్దార్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను కలిసి సన్మానించారు. ముందుగా సీనియర్ సిటీజేన్స్ చట్టం పుస్తకాలను తహశీల్దార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డీవోల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షుడు, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యవర్గమును తహశీల్దార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్, గౌరవ సలహాదారు వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యవర్గ ప్రతి నిధులు పాల్గొన్నారు.

## నేడు రైతులకు శాస్త్ర వేత్తలతో అవగాహన సదస్సు

ములకలపల్లి మే 30 ప్రభాతవార్త :

నేడు ములకలపల్లి రైతు వేదికలో వ్యవసాయ సాగు పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వానకాల సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి అరుణ్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఎదురుకుంటున్న సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కావున రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రఅవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యఅతిథి అందించే సందేశం రూపొందించేదుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 నాటికి సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అదనపు, ఎస్పీ భీమ్ రావు వివిధ జిల్లాశాఖల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## స్వాధీనంలోకి నాల్గవ తరగతి సంఘ కార్యాలయము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంజిల్లా కార్యాలయం ను కొత్తగా ఎన్నికైన నూతనకార్యవర్గం జిల్లా అధ్యక్షురాలు కె.అరుణ ఆధ్వర్యం లో శుక్రవారం స్వాధీనం లోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ నూతన కార్యవర్గం గా మేము ఎన్నిక య్యామని, నెల రోజులు కావస్తున్నా పాత కార్యవర్గం సంఘ భవనాన్ని స్వాధీనం చేయక పోవడంతో సంఘనాయకులు,సాధారణ సభ్యుల ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నామన్నారు.జిల్లాలోని నాల్గవతరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని,రాష్ట్ర సంఘం ఎ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ,అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్,ట్రెజరర్ ఎం.డి.నసీరోద్దీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ ఉద్యోగాలకు ఎన్.యస్.వి. విద్యార్థుల ఎంపిక

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఎన్.యస్.వి. డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న కామర్, మెనెజ్మెంట్ విద్యార్థులకు బజాజ్ ఫిన్ సర్వ్ మరియు రూబికాన్ వారి ఆధ్వర్యంలో శ్రీరామ్ గ్రూప్ ఆఫ్ హోమ్ లోన్స్ ఐటి , నాన్ ఐటి విభాగంలో ఉద్యోగాల కోసం శుక్రవారం ఎన్.యస్.వి. డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్లేస్మెంట్ డ్రైవ్లో వివిధ విభాగాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుగ్గిల్ల శివాణీ, బలుసు అఖిల, చెన్న శ్రీజ, గజ్జి ప్రవళిక, గట్టు పూజిత, ఎర్రోజు తేజశ్విని, నీలం మానస, పొన్నం హర్షిని, సిరిపురం మధుమిత, సుంకె వైష్ణవి, పి. దీక్షితలు ఉద్యోగాలకు ఎంపిక య్యారు. ఉద్యోగాలు సాంధించిన విద్యార్థులకు 4 నెలల పాటు ఇంటర్న్ షిప్ ట్రేనింగ్ అందిస్తు రూ 16000/ జీతం కూడా ఇస్తారు. ట్రేనింగ్ పూర్తి అవగానే సంవత్సరానికి రూ 5 లక్షల ప్యాకేజీ తో ఉండే ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. గ్రామీణ ప్రాంతంలో డిగ్రీ చదువుతు కార్పోరేట్ ఉద్యోగాలకు 5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాంధిచాడానికి ముఖ్య కారణం మేము కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం నుండే ఉద్యోగ సాధనకు కావలసిన మేళుకోలను అందిచడం ద్వార తృతీయ సంవత్సరం చదువుతునే ఉద్యోగాలు సాధించడం సాధ్యమైనది కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ గారు తెలిపారు. ఇట్టి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ , అకాడమిక్ డైరెక్టర్ ఎస్. నరేష్ ప్రిన్సిపల్ మునీంధర్ రెడ్డి గారు, మరియు అధ్యాపకులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిచారు.

## మహిళాచట్టాలపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



మహిళల రక్షణ,వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై, షీ టీం, భరోసా సెంటర్ యొక్క పనితీరు గురించి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా బరోసా కేంద్రం, షీ టీం వారు పిల్లలు, మహిళలు అనుభవించే వేధింపులు, హింసకు చట్ట పరంగా ఉన్న పరిష్కారాలను వివరించారు. అవసరమైన వ్పుడు పోలీసుల సహాయాన్ని తీసుకోవాలంటూ సూచించారు. నేరుగా సంప్రదించలేను వారు షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించవాలని అన్నారు. ఉపాధ్యాయులు సమాజాన్ని ఎంఒఎల్డి చేసే ముఖ్యమైన స్తంభాలని అభివర్ణించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలు, లైంగిక వేధింపుల నివారణ చట్టం (పి ఒ సి ఎస్ ఓ యాక్ట్), వంటి చట్టాలపై అవగాహన కలిగించాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక అభివృద్ధికి మద్దతుగా ఉండాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనూష , సపోర్ట్ పర్సన్స్ సుజాత ,సౌజన్య మహిళా కానిస్టేబుల్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలే ప్రభుత్వ లక్ష్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని పేద వర్గాలకు ఇందిరమ్మ గృహాలను నిర్మించి పేదల పక్షాన నిలవాలని ఆలోచనతో ముందుకు వెళుతున్నదని కొడిమ్యాల మండలంలో 44 ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి అనుమతి పత్రాలను మంజూరు చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కేడిసిసిబి మాజీ డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొడిమ్యాల పిడుగు ప్రభాకర్ రెడ్డి, నాయకులు కొండూరి రాజేష్, చంద్రమోహన్ రెడ్డి, స్వామి, మల్లేశం, రవి, లక్ష్మీరాజం, జితేందర్, గంగయ్య, హుస్సేన్, ప్రశాంత్, రాజమల్లు, నాగార్జున, లింగాల అజయ్, కోలపురం రమేష్, రాఘవరెడ్డి, సాయి, శ్రీను, రంజిత్, సన్నీ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఇంటర్ స్పాట్ కేంద్రాలలో నేడు నల్ల బ్యాడ్జిలతో నిరసన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అధ్యాపకులకు రావలసిన రెండో వార్షిక ఇంక్రిమెంట్ విషయంలో కుట్రలు చేస్తున్న కొంతమంది వ్యక్తులకు వ్యతిరేకంగా శని, ఆదివారాలలో తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్ మూల్యాంక కేంద్రాల వద్ద నల్ల బ్యాడ్జీలతో ,నల్ల చొక్కాలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ,తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొట్టాల తిరుపతి రెడ్డి, అత్తినేని శ్రీనివాస్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 సంవత్సరాల పైగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ గా పని చేస్తూ, జీవో నెంబర్ 16 ప్రకారం మే 3, 2023 వ తేదీ న రెగ్యులర్ లెక్చరర్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు చేపట్టడం జరిగిందని, గత సంవత్సరం మొదటి సంవత్సరం వార్షిక ఇంక్రిమెంట్ తీసుకోవడం జరిగిందని, మే, 04 /2025 వ తేదీతో ఎటువంటి రిమార్కులు లేకుండా రెండు సంవత్సరాల ప్రొబిషనరీ పీరియడ్ పూర్తి చేసుకోవడం జరిగిందని ,ఈ నేపథ్యంలో పై అధికారుల నుంచి ఎటువంటి లిఖితపూర్వకమైన ఆదేశాలు లేనప్పటికీ ,కొన్ని సంఘాల నాయకులు దురుద్దేశంతో, కుట్రపూరితంగా నూతన అధ్యాపకులకు సహజంగా రావలసిన రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేయకుండా కుట్రలు పన్నారని, వీరి కుట్రలు నిరసిస్తూ ఈనెల 31/05/2025 , 01/06/2025 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మూల్యాంకన కేంద్రాలలో నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి విధులు నిర్వహిస్తూ నిరసన తెలియజేస్తామని, 01/06/2025 తేదీ నాడు లంచ్ అవర్ లో ఇంటర్ మూల్యాంకన కేంద్రాలలో క్యాంప్ ఆఫీసర్లకు వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఎఫ్ ఆర్ 24, ఎఫ్ ఆర్ 26, ఎఫ్ ఆర్ 31, ఏపీ సబార్డినేట్ సర్వీసు 1996, రూల్ నెంబర్ 18 ప్రకారం రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి తప్పనిసరిగా ఇంక్రిమెంట్ చేయాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిల్లా పరిధిలోని బాధిత అధ్యాపకులను కోరారు.

## జగిత్యాల మహిళా పోలీస్ భరోసా అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని ఓల్డ్ హైస్కూల్ లో జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ లో నాలుగవ రోజున బాలల మరియు మహిళల రక్షణకు ప్రత్యేకంగా భరోసా బృందం పనిచేస్తుందని, బాలికల పట్ల గాని, మహిళల పట్ల గాని వేధింపులకు గురిచేసే అసంఘటిత చర్యలు పట్ల మా బృందం వారికి సంబంధిత సమాచారం అందిస్తే వెంటనే స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఇటువంటి సౌకర్యాన్ని వినియోగించుకొని మహిళలకు బాలలకు రక్షణ కల్పించాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత పోలీస్ బృందము సభ్యులు సుజాత , సునీత పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా 25 మహిళా సంఘాలతో కలిపి శ్రీధర్ బాబు మహిళా సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనుల్లో భాగంగా.. పట్టణంలోని 12 వ వార్డులో కోటి 50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం,కోటి యాభై లక్షలతో మురుగు కాలువల నిర్మాణం,మరో కోటి 50 లక్షలతో అర్బన్ కాలనీలో అమృత్ టు స్కీం ద్వారా ఇంటింటికి తాగునీటి పైపులైను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా గతంలో సోనియా గాంధీ,ఇందిరాగాంధీ పేరుతో సమైక్య సంఘాలను ఏర్పాటు చేశామని ఆ సంఘాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని,శ్రీధర్ బాబు పేరు పై ఏర్పడిన సంఘం కూడా అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శ్రీధర్ బాబుకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు కవిత, ఆర్పీ రమ్య,సోనియా గాంధీ సమాఖ్య అధ్యక్షురాలు పిట్ల లావణ్య,ఉపాధ్యక్షురాలు దారంగుల లక్షి ్మ,కార్యదర్శి మాగిని స్వప్న,జ్యోతి,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అరిసెల మాధవి, హసీనా,నాగమ్మ,ధరంగుల పోసాని,ఎండి జాకీర్, సాహో శ్రీను, సోహెల్,అలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## సాయి శ్రీనివాస ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ లో ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బిజ్జరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సాయి శ్రీనివాస హాస్పిటల్ లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి,ఈశిబిరంలో జనరల్,కంటి కి



సంబంధించిన సమస్యలను పరిష్కరించి సుమారు 200 మంది రోగులకు మందులు,కంటి అద్దాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ అవుట్ల లక్ష ్మణ్,నాయకులు అబ్దుల్ హఫీజ్,ఇల్లందుల రాజు,పోట్ట ప్రేమ్,కంబ శంకర్,సుమంత్, సాగర్,వంశీ,మనీషా, సుజాత,సోనీ, దీపిక,తదితరులు పాల్గొన్నారు.

## సుజిత్ రావ్ నివాసంలో...



టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శుక్రవారం సుజిత్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచడం జరిగింది.అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కాంగ్రెస్ కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుత్బుద్దీన్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొడిమ్యాల దీపక్ రాజ్,నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,మహబూబ్ ఖాన్,ఎండి జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మల్లాపూర్‌లో బడిబాట కార్యక్రమం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం రోజున బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి ఇంటింటా తిరుగుతూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియం చదువుతో పాటు అధిక ఆటలు పాటలతో అధిక ప్రాధాన్యత ఉందని కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను చదివించాలని అడ్మిషన్లు ప్రారంభమైనవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాని అధ్యయనాలు శకుంతల దేవి ఉపాధ్యాయులు రాజేందర్ గోవర్ధన్ నిరంజన్ గౌడ్ స్రవంతి ప్రవళిక చైర్మన్ లక్షి ్మ స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పన్నుల వసూళ్ల కోసం నకిలీ పోన్ కాల్స్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణ ప్రజలకు మున్సిపల్ పన్నులు చెల్లించాలని నకిలీ పోన్ కాల్స్ వస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..మున్సిపల్ కమిషనర్ పేరుతో లైసెన్స్ ఫీజు, ఇంటి పన్ను బకాయలు కట్టవలసి ఉన్నదని ఫేక్ కాల్ చేస్తూ,స్కానర్ పంపించి డబ్బులు వసూలు చేస్తున్నారని మాదృష్టికి వచ్చిందని తెలిపారు.ప్రజలు అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, నమ్మి మోసపోవద్దని అన్నారు. మున్సిపల్ సిబ్బంది ఎవరు కూడా అలా కాల్ చేసి స్కానర్ ద్వారా డబ్బులు పంపమని అడగరని,మున్సిపల్ సిబ్బంది బకాయిలు ఉన్నచో నేరుగా వచ్చి డబ్బులు తీసుకొని రసీదు ఇస్తారన్నారు.ఈ ఫోన్ నెంబర్ 8247649631 ద్వారా మీరు ట్రేడ్ లైసెన్స్ డబ్బులు కట్టాలి అని ఫేక్ కాల్ చేసి మీకు నమ్మించి స్కానర్ పంపుతారని,స్కానర్ నెంబర్ 8092677746 మున్సిపల్ కమిషనర్ పేరుతో డబ్బులు కట్టమని డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది.కాగా మున్సిపల్ నుండి స్కానర్ ద్వారా ఎటువంటి లావాదేవీలు జరగవని, ప్రజలు ఫేక్ కాల్స్ నమ్మి మోసపోవద్దని తెలిపినారు.

## ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని జగిత్యాల రోడ్ కృష్ణ మందిర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ రఘు, జగిత్యాల జిల్లా జమాతే ఉల్మ అధ్యక్షుడు ముఫ్తి మజర్ ఖస్మిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఐకన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈఓ అజరోద్దిన్, అక్బర్, అయాన్, అస్లాం, ముక్రం బైగ్, తిప్పిరి గంగాధర్, రియాజ్, అజర్, సుజాయిత్ అలీ, హస్సన్ తదితరులు పాల్గొన్నారు

## జనసేన సభ్యత్వ కిట్ల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తీసుకున్న నిర్ణయంలో భాగంగా జనసేన పార్టీ క్రియాశీల నాయకులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు బొంగునూరి మహేందర్ రెడ్డి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరీ శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్ కే. సాగర్, ఎడమ రాజేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కిట్ల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ఇంఛార్జి నేమూరీ శంకర్ గౌడ్, జనసేన పార్టీ జగిత్యాల జిల్లా, కోరుట్ల నియోజక వర్గం సీనియర్ నాయకులు గంగం అజయ్ కుమార్ కి జిల్లాలో జనసేన పార్టీ కిట్ల పంపిణీ చేశారు.జనసేన పార్టీ సభ్యత్వం ఎక్కువ సంఖ్యలో తీసుకోవాలని తద్వారా సభ్యత్వంతో పాటు భీమా కూడా కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రామారావు రాజశేఖర్, కమటం భరత్, ఎర్ర రాజ్ కుమార్, విశాల్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం లక్కారం గ్రామ బిఆర్ఎస్ నాయకుడు గుర్రాల రవి కూతురు సరస్వతి సంతోష్‌ల వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజారెడ్డి, లక్కారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, మాజీ ఉప సర్పంచ్ బర్ల రాయగట్టు, చిలువేరి నరేష్, రాజబాపు, దొరి సంపత్, గుర్రాల రాజయ్య తదితరులున్నారు.

## నూతన తహసిల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ ధీరజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలకు



మెరుగైన సేవలు అందించాలని మండల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో బైరి రవి, ఢిల్లీ శంకర్ , దొడ్డే శంకర్, వెంకట్ రెడ్డి , భగవాన్ రెడ్డి , రాజీ రెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

*సిరిసిల్ల, మే 30 , ప్రభాతవార్త*

జిల్లాలో జూన్ 2న నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద వైద్య బృందాలచే




వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు కలెక్టరేట్ ఏ ఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ ఆధ్వర్యంలో శుక్రవారం కేకు కట్ చేశారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని దేవుడిని వేడుకున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో జిల్లాస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదిగిన నేతగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల వెంకట్, అంతగిరి బాలపోచయ్య, కరివేద కరుణాకర్ రెడ్డి, మచ్చ రాజేశం, జెట్టి మల్లేశం, జమాల్, బడుగు లింగం, గొడుగు నర్సయ్య, నవీన్ రెడ్డి, గూడ నరేందర్ రెడ్డి, జుట్టు నగేష్, ఒగ్గు మధు, గంగం అనిల్ కుమార్, యాస నిఖిల్, పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

పేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, ఉద్యానవన అధికారులు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రైతులకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. పంటలకు సరైన మోతాదులో యూరియా ఉపయోగించడం, పచ్చిరొట్ట ఎరువులు వాడకం, వర్మి కంపోస్ట్, పశువుల ఎరువు వాడడం, అవసరమైన మొతాదులో రసాయనాల వాడకం, సాగునీటి యాజమాన్యం, కూరగాయల సాగు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, వేప సంబందిత పురుగుల మందులు వాడటం, పంటమార్పిడి తదితర అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు



వివరించారు. పలు పంటలు సాగుపై రైతుల సందేహాల ను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ టి. అరుణ్ బాబు, డాక్టర్ ఎ. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎం. డి. సలావుద్దీన్, ఉద్యానవన అధికారి సి హెచ్ లోకేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, తిరుపతి రెడ్డి, లీడ్ బ్యాంకు కౌన్సిలర్ వెంకట రమణ, వ్యవసాయ విస్తరణాధికారి బి. ప్రవీణ్, కళాశాల విద్యార్థులు సాయి, సంవర్ధ్, ప్రగ్య, ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి హరీష్ లతోపాటు పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

వేసవిలో కబడ్డీ, వాలీబాల్ క్రీడా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు శుక్రవారం టి షర్టులు అందించారు. మండలంలోని గాలిపెల్లి పాఠశాల వేదికగా ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో గాలిపల్లి మరియు పరిసర గ్రామాల బాల బాలికలకు స్థానిక రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఫ్రెష్ చికెన్ సెంటర్ ఇల్లంతకుంట వారు దుస్తులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పావని, ఈతరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు, గోవికారి నరేష్, ఎంద్ర సాయి గణేష్, రెడ్డి అసోసియేషన్ బాధ్యులు రవీందర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వంశీ, వ్యాయామ ఉపాధ్యాయులు సాన బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేట విద్యార్థికి గౌలిదొడ్డి సీఈఓ కళాశాలలో ప్రవేశం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన చిప్పల విశాల్ కు గౌలీదొడ్డి సీఈవో కళాశాలలో ప్రవేశం పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. స్థానిక పాఠశాలలో విశాల్ 2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 561 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచినట్లు తెలిపారు. పాఠశాలకు, అటుతల్లిదండ్రులకు గ్రామానికి విద్యార్థి వన్నె తేవడం కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి గౌలీదొడ్డి కళాశాలలో ఇలాంటి సీటు దక్కడం అభినందనీయమన్నారు. ఈ కళాశాలలో చదివినటువంటి విద్యార్థులు ఐఐటి సాధించడం చాలా సులువు అన్నారు. ప్రవేశం సాధించిన విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు తోపాటు ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, తాడూరి సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడి కాడి కొమురయ్య, శనిగరం నారాయణ, అజ్మీర కవిత, జడల విజయ శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పల్లె స్నేహ లతోపాటు తదితరులు అభినందించారు.

## 55 వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

*ముస్తాబాద్, ప్రభాతవార్త*

సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కార్మికుల సమస్యల కోసం హక్కుల సాధన కోసం సిఐటియు లోకిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బస్టాండ్ చౌరస్తా వద్ద 55వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆకుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సిఐటియు అధ్యక్షుడు లోపిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొల్లాటి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చి గారి రమేష్, బడుగు బిక్షపతి, కోమట పోచయ్య, రాజు, దేవరాజు, శ్రీను, సుధాకర్, బాబాయ్, రేణుక వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కార్మికులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన లక్కం బాబు

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు శుక్రవారం రోజు హైదరాబాద్ క్వార్టర్స్ లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సమాచార పౌర సంబంధాలు రోడ్లు భవనాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సమావేశంలో మంత్రి తో భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గ్రామాలలో రోడ్లు మొదలైనా అంశాలపై మంత్రితో మాట్లాడినట్టు తెలియజేశారు కార్యక్రమంలో అడవి పదిర ఉత్తం అంజయ్య, బైరి సాయి తనుగుల ప్రకాష్ తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఎంపీడీవో అనముల రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. మంజూరైన ఇండ్లు లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. ప్రతి ఇల్లు 400 చదరపు అడుగులు నుండి, 600 చదరపు అడుగులు మించకుండా నిర్మించుకోవాలని సూచించారు. ఇండ్లు నిర్మించుకునే వారికి ఇసుక ఉచితంగా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 30వ తేదీ లోపు పనులు ప్రారంభించని వారి పేర్లు తొలగించి వారి స్థానంలో క్రొత్త వారికి మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముగ్గులు వేసుకునే ముందు పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీకి చమాచారం ఇచ్చి వారు తీసుకునే ఫోటోకు సహకరించాలని కోరారు. బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ఇచ్చి మీ పేరును బిల్లు అనుమతి నమోదులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారు ఇంటి నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. సమావేశంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ ృ , మాజీ సర్పంచ్ పూజం భూమరాజం, కూరేల్లి రామచంద్రం, మోతే భాగ్యలక్ష్మి ృ, ఎర్ర కావేరి, బానోత్ ప్రవీన్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ లతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంతాన సాఫల్య శిబిరానికి విశేష స్పందన

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*



ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. సిరిసిల్ల పట్టణంలోని తారకరామ మల్టీ స్పెషాలిటీ ,ఫెర్టి9 (కరీంనగర్) ఆసుపత్రులఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్ల లో ఉచిత మెగా సంతాన సాఫల్య వైద్య శిబిరాన్నినిర్వహించారు. శిబిరంలో దాదాపు 200 మంది పైగా సంత్నాన లేని దంపతులు ఈ మెగా వైద్య శిబిరంలో వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సంతానం లేని దంపతులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని, స్కానింగ్ అవసరమైన వారికి ఫెర్టి9 కరీంనగర్ బ్రాంచ్ లో ఉచితంగా పరీక్షలు చేయబడుతాయని ని తెలిపారు. ఈ శిబిరంలో ఐదుగురు డాక్టర్ల బృందం మరియు తారక రామ హాస్పిటల్ యాజమాన్యం దొంతుల రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 2వ తేదీన జెండా వందనం చేయనున్న ప్రభుత్వ విప్

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు**

*జారీసిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*

వచ్చే నెల జూన్ రెండో తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండవ తేదీన సోమవారం ప్రభుత్వ విప్ సిరిసిల్లలో జాతీయ జెండా ఆవిష్కరించి ..పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించనున్నారు.

# వేములవాడ రాజన్న గోశాలలో ఎనిమిది కోడెల మృత్యువాత

-ఆందోళన వ్యక్తం చేస్తున్న భక్తులు
-పరిమితికి మించి గోశాలలో కోడెలు
-అధికారుల నిరక్ష్యం తోనే కోడెలు మృత్యువాత పడుతున్నాయని భక్తుల ఆరోపణ




వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ తిప్పాపూర్ లో ఉన్న రాజన్న గోశాలలో పెద్ద ఎత్తున కోడెలు మృతి చెందడం పట్ల రాజన్న భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గురువారం మృతిచెందిన కోడెలను అర్ధరాత్రి మూల వాగులో ఎవరికి తెలియకుండా గోశాల సిబ్బంది ఖననం చేశారు. కోడె మొక్కు ద్వారా ఆలయానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్న కోడెలను కాపాడాల్సిన ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదు దేశంలో ఎక్కడా లేని విధంగా వేములవాడ రాజన్న ఆలయంలో శివుని వాహనం నందిని దేవుడిలా కొలుస్తూ మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీ వేములవాడ రాజన్న ఆలయంలో ఉంది. ప్రస్తుతం వేములవాడ రాజన్న ఆలయ అధికారుల నిరక్ష ్యంతో శివుని వాహనమైన కోడె మృత్యు ఘోషతో విలవిలలాడుతోంది. రాజన్నకు భక్తులు సమర్పించిన నిజ కోడేలు తిప్పాపూర్ లోని గోశాలకు తరలిస్తుండగా ప్రస్తుతం అవి పరిమితికి మించి ఉండడం తోపాటు పర్యవేక్షణ లోపం వాటికి శాపంగా మారింది. నిత్యం పదుల సంఖ్యలో స్వామివారి గోశాలలోని కోడెలు మృత్యువాత పడుతుండగా ఆలయ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు....దక్షణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో కోడె మొక్కుఅత్యంత పవిత్రమైనదిగా భక్తులు భావిస్తుంటారు. ఏటా స్వామివారికి ఈ కోడెమోక్కుపై 25 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుంది. అయితే భక్తులు సమర్పించిన కోడెలను రైతులకు అందజేసే విధానం ఉండగా పలు అవకతవకలకు పాల్పడంతో గత ఆరుమాసాలుగా పంపిణీని ఆలయ అధికారులు నిలిపివేశారు. ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం, పరిశీలించి వ్యక్తిగతంగా వాటిని సంరక్షి స్తానని అఫిడవిట్ తీసుకొని అప్పగించే విధానం ఉండగా ,పెద్ద మొత్తంలో కోడెలు ఒకరికి అప్పగించగా వివాదానికి దారితీసింది. ప్రస్తుతం స్వామివారికి భక్తుల సమర్పిస్తున్న కోడేలను తిప్పాపూర్ గోశాలలో ఉంచుతున్నారు. ఆ గోశాలలో సుమారు 600 వరకు కోడెలు ఉండే వసతి సౌకర్యాలు ఉండగా ప్రస్తుతం రాజన్న గోశాలలో 1200 పైగా కోడెలు ఉండడంతో సరియైన వసతి సౌకర్యం లేక మృత్యువాత పడుతున్నట్లుగా భక్తులు ఆరోపిస్తున్నారు. వందల కోట్ల ఆదాయం ఉన్న కోడెల సంరక్షణలో రాజన్న ఆలయ అధికారులు నిరక్ష ్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం

# రానున్న రోజుల్లో బిజెపి పార్టీదే అధికారం నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని

చందుర్తి మే 30 ప్రభాతవార్త:



రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి పార్టీ వేముల వాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస రావు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముందు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు, ఈ సందర్భంగా వికాసరావు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలను చూసి రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధి కారంలోకి రావడం తధ్యమన్నారు, ఈ కార్య క్రమంలో చందుర్తి మండల బిజెపి పార్టీ అధ్య క్షుడు మొకిలే విజేందర్, మాజీ జిల్లాఅధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్,కృష్ణస్వామి వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజ శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్,కిషన్ మోర్చా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, నాయకులు రాపల్లి శ్రీధర్, చిలుమల హనుమయ్య చారి ,మర్రి మల్లేశం, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, మట్కామ్ మల్లేశం. పత్తిపాక శ్రీనివాస్, లోకోజి సతీష్, చింత కుంట గంగాధర్, పేరుక గంగరాజు, తోట శంకర్, చింత కుంట సాగర్, కూసుంబ లింగారావు,పడమటి మల్లేశం, కొక్కుల నరేష్, దివ్య సాగర్, పాటి సుధాకర్, బోరుగాయ తిరుపతి. వెంకట్ రెడ్డి బాపు రెడ్డి. ఎంజాల శ్రీనివాస్ తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ

చందుర్తి మే 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు శుక్రవారం చందుర్తి ఎంపీ డీవో ప్రదీప్, మాజీ జెడ్పి టిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాణాల రవీందర్ రెడ్డి భూమి పూజ చేశారు, గ్రామానికి 28 ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా ఇందులో 10 గృహాలకు భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులు యుద్ధ ప్రాతిపదికన గృహాలను నిర్మించుకోవాలని కోరారు, రెండవ విడతలో మరికొంతమందికి గృహాలను మంజూరు చేస్తామని తెలిపారు.గ్రామానికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిన స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి అనిల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంటి ఏసుదాసు,వట్టిమల్ల రవి జయ సుధ,నరేష్, బద్దం భాగ్యవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

చందుర్తి మే 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మాజీ సర్పంచ్ భీమ రాజ్ కనకరాజు ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘ నంగా నిర్వహించారు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు జన్మదిన వేడుకలను నిర్వహించినట్లు కనకరాజు తెలిపారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్ల పంపిణీ చేశారు, కనకరాజు మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీధర్ బాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు చింతం ముత్తయ్య, ముదిగంపల్లి రాములు, దుమ్మ శంకర్,దుమ్మ నర్స య్య, తిప్పని గంగయ్య, తిప్పని శంకర్,గుండోజి శ్రీనివాస్, తిప్పని నర్స య్య, మెంగని వెంకటరాజం, భీమరాజు భూమయ్య, దుమ్మ జనార్ధన్, అంజిరెడ్డి, శ్రీనివాస్,దుమ్ము బాబు, రామిడి నరేష్, మెరుగు అరుణ్, దుమ్ము అనిల్, పత్తిపాక నరసయ్య,బొడ్డు భూమయ్య, చింతం శ్రీనివాస్, కోరుట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల తనిఖీ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ మహంకాళి టెంపుల్ బైపాస్ రోడ్ లో గాలా పెట్రోల్ బంకును ఫైర్ సిబ్బంది తనిఖీ చేసి పెట్రోల్ బంకు గురించి తగు నిబం ధనలు పాటిస్తున్నారో లేదో పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది పెట్రోల్ బంకుల యాజమాన్యం కూడా ఫైర్ సేఫ్టీ పాటిస్తున్నామని ఫైర్ సిబ్బంది ఇచ్చిన సలహాలు సూచనలు పాటిస్తూ పెట్రోల్ బంకు నిర్వహిస్తు న్నామని తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు బత్తుల దేవరాజు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ..బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు .. పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. దేవరాజు పిల్లల పై చదువులకు తమ వంతు చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, అంజద్ పాషా, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం తెలంగాణ హైకోర్టు జడ్జి అలిశెట్టి లక్ష్మినారాయణ కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఆలయానికి చేరుకున్న హైకోర్టు జడ్జికి జిల్లా జడ్జి పూలబొకే అందించారు. అనంతరం ఆలయంలోకి చేరుకున్న జడ్జి దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఈవో వినోద్ రెడ్డి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ జడ్జిలు, ప్రొటోకాల్ పర్యవేక్షకులు ఉన్నారు.



# మంత్రి ఉత్తమ్ గాలిలో వచ్చి.. గాలి మాటలు చెప్పిండ్రు..

**-జిల్లా సమీక్ష సమావేశం తో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు..**

**-ఇందిరమ్మ ఇండ్ల పథకంపై సమావేశంలో ఎటువంటి స్పష్టత లేదు**

**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు జివి రామకృష్ణా రావు**

మానకొండూర్, ప్రభాతవార్త :



జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గాలి మోటార్ పై గాలిలో వచ్చి, గాలి మాటలు చెప్పి పోయిండని, జిల్లా సమీక్ష సమావేశం తో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ...రాష్ట్ర మంత్రులతో కలిసి గురువారం ఏర్పాటుచేసిన జిల్లా సమీక్ష సమావేశం ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఎటువంటి స్పష్టత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వలేదన్నారు.ప్రజా పాలనలో లక్షలాది దరఖాస్తులు వచ్చాయి,గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తామని హామీ ఇచ్చారని కానీ అది ఎందుకు జరగలేదన్నారు. ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేసి, స్థానిక కాంగ్రెస్ నాయకులను ఇందిరమ్మ కమిటీలలో సభ్యులుగా నామినేట్ చేసిందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో జాప్యం జరుగుతున్న అడిగేవాడు లేడనిఎల్1, ఎల్2, ఎల్3 ఎంపికలపై స్పష్టత అధికారులు ప్రభుత్వం స్పష్టత చెప్పలేదన్నారు.నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ శక్తి రూ.4 లక్షల రూపాయలు మంజూరు చేయడం విఫలమైందని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయలతో కేబుల్ బ్రిడ్జ నిర్మాణం చేపట్టి పర్యట కేంద్రంగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబుల్ బ్రిడ్జ్ అందకారంగా మారిందని ఆరోపించారు. జిల్లా అధికారులు స్పందించి కేబుల్ బ్రిడ్జిపై విద్యుత్ లైట్లను వెలిగించాలని,రహదారిపై ఉన్న మొక్కలను రక్షి ంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పల్లెలో ఇసుక మాఫియా జోరుగా కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్లపై వాహనంలో వస్తే జిల్లాలోని రోడ్ల పరిస్థితి ఏర్పడేదని, గాలి మోటార్ పై వస్తే ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ప్రభుత్వం రాజీవ్ యువ శక్తి పథకంలో సిబిల్ స్కోరు ఆధారంగా లబ్ధిదారులను ఎన్నుకోవడం సరైనది కాదని, పేద యువతకు సిబిల్ స్కోరు ఎలా ఉంటుందని, వారికి మంచి సిబిల్ స్కోరు ఉంటే బ్యాంకు స్వయంగా రుణాలు ఇస్తుండేది కదా అన్నారు.మీరు కాంగ్రెస్ క్యాడర్ను లబ్ధిదారులుగా ఎంచుకుంటున్నందున ఇది రాజీవ్ యువ శక్తి కాదు, కాంగ్రెస్ యువ శక్తి అన్నారు.రైతు బంధు ద్వారా ఎంత మంది రైతులకు ప్రయోజనం చేకూరిందో చెప్పాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెరుగైన వైద్య సేవలను అందించామని, నేడు ప్రభుత్వ పాలనలో మాత శిశు ఆసుపత్రిలో సుఖప్రసావాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలు వెళ్లాలంటే భయపడుతున్నారని తెలిపారు. వైద్య అధికారులు ప్రజాసేవళ పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించకుంటే బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేపడుతుందన్నారు. ఈ సమావేశంలో.. నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ , మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మండల బి ఆర్ఎస్ నాయకులు శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పిట్టల మధు, గుర్రం కిరణ్, దండ బోయిన శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మంథని ముద్దుబిడ్డ ఐటీ, శాసనసభ వ్యవహారాల, భారీ పరిశ్రమలు, కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాత్ర విశిష్టమైనదని,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్,వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు....శ్రీధర్ బాబు గారు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకొన్నారని తెలిపారు. ఎంతో మందికి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. వారి తండ్రి స్వర్గీయ శ్రీపాదరావు అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాల్లో ఎన్నో సంచలనాలు సృష్టిస్తూ,రాణిస్తూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.రాష్ట్ర రాజకీయాలకు ఒక ఐకాన్ శ్రీధర్ బాబు అని చెప్పారు. వారి జన్మదినోత్సవం సందర్భంగా శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా శుభ పరిణామం అని తెలుపారు. ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఉత్సాహంగా జీవించాలని పిలుపునిచ్చారు.విజేతలకు జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే ప్రత్యేక వేడుకలలో శ్రీధర్ బాబు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటపల్లి స్వామి,ప్రధాన కార్యదర్శి, ప్రతినిధులు రమేష్, ముస్తఫా, నరేష్, బాబు శంకర్, మధుకర్, గంగరాజు, శివప్రసాద్, లక్ష్మణరావు,రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘ నంగా నిర్వహించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గోపగోని సారయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు గజనవెనా సదయ్య ఎంసీపి చైర్మన్ రావిడి తిరుపతిరెడ్డి మాజీ జెడ్పిటిసి లంక సదయ్య ఎండి మునీర్ వైస్ చైర్మన్ సబని రాయమల్లు యూత్ అధ్యక్షులు శివరామకృష్ణ మాజీ సర్పంచ్ మాదాస్ సతీష్ , మాజీ ఉప సర్పంచ్ కొమరయ్య గౌడ్ ,మాజీ ఎంపిటిసి బంగారి రమేష్ ,డైరెక్టర్స్ తదితరులు ఉన్నారు

## దేవుని తండాలో సివిల్ రైట్స్ డే

చందుర్తి మే 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం దేవుని తండాలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం( సివిల్ రైట్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా అంటరానితనం నిర్మూలన కోసం గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ , పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్య దర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## వేడుకల్లో కాంగ్రెస్ నేతలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని దేవంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వరాల చారి కూతుర్ల నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో శుక్రవారం మండల కాంగ్రెస్ నేతలు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో మండల మార్కెట్ చైర్మన్ ఓదెలు, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అనుమతిలేని ప్రైవేట్ విద్యాలయాలపై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్,ఎఫ్,ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ప్లకార్డ్స్ తో శుక్రవారం నిరసన చేశారు.అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలు, కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,వాటిని మూసి వేయాలన్నారు.జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో రోజురోజుకి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు కనీసం అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుక వస్తున్నాయని తెలియజేశారు. జిల్లా అధికారికి పర్మిషన్ లేని పాఠశాలలు కళ్లకు కనపడటం లేదా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంపెల్లి అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ , సందేశ్ చేని శ్రీకాంత్ నాయకులు అక్షయ్, ఆంజనేయులు, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటి,ఇండస్ట్రీస్,శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం జరిగాయి.కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో వాకర్స్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమాలలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.మాతాశిశు ఆసుపత్రిలో శ్రవణ్ నాయక్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో దన్నాసింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కటింగ్ చేశారు.ఇందిరా చౌక్ వద్ద కొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఖార్ఖాన గడ్డ వృద్ధాశ్రమంలో సుమన్ గ్యాస్ట్రో హాస్పిటల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు, సివిల్ ఆసుపత్రిలో కిరణ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.కోర్టు చౌరస్తా వద్ద పోతారం సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.



# ఘనంగా ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: క్రీడలు మానవ ఉరుకుల, పరుగుల జీవితంలో క్రీడలను ఒక సమభాగంగా చేసుకోవాలని అప్పుడే శరీర మానసిక ఉల్లాసాన్ని కల్గుతుందని, గత నెల రోజులుగా హుజురాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం శుక్రవారం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పురపాలక సంఘం కమీషనర్ కెంసారపు సమ్మయ్య



అధ్యక్షతన ప్రముఖ సాంస్కృతిక బుల్లితెర కళాకారుడు ఆర్ సదానందం ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కమీషనర్ సమ్మయ్య, అతిథులు ఆర్ సదానందం మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు నేటి సమాజంలో చెడు అలవాట్లకు బానిస కాకుండా సెల్‌ఫోన్లకు అతుక్కుపోఎకుండా, పిల్లలను శారీరకంగా, మానసికంగా ఉత్సాహవంతులుగా ప్రోత్సాహించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని వారు అన్నారు. ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా మున్సిపాలిటీ, వాకర్స్ అసోసియేషన్ వారు క్రీడా శిక్షణ శిబిరములను నిర్వహించాలని వారు కోరారు. విద్యార్థు క్రీడా శిక్షణ శిబిరంలో పౌష్టికాహారం అందించిన దాతలకు మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు బండ శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి, సభ్యులు, మున్సిపల్ ఇంజనీర్ సాంబరాజు, మేనేజర్ భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జె శ్రీకాంత్, యండి రషీద్‌లతో పాటు వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల్లో పేదలకు అన్నదానం



జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: తెలంగాణ ఐటి, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పేదలకు అన్నదానం చేశారు. శుక్రవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు బ్లాక్ బి కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జమ్మికుంట శివాలయంలో (బొమ్మల గుడిలో) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, టిపిసిసి ప్రచార మెంబర్ సాయిని రవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, అల్లం చంద్రయ్య, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గొట్టె ప్రభుదాస్, నాయకులు బుర్ర కుమార్ గౌడ్, రాజమౌళి, ముద్దమల్ల రవి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జద్ మొహమ్మద్ ఆధ్వర్యంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56 వ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో పేద ప్రజలకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి, జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగురు సదయ్య, శ్రీపతి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం మహమ్మద్, ముద్దమల్ల రవి, జమ్మికుంట మండల మాజీ ఉపాధ్యక్షులు పొనగంటి రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య, ఐఎన్‌యుసి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల శ్రీనివాస్, బుర్ర కుమార్, యాట్ల అశోక్, తిరుపతి, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్య నవీన్, యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, సన్నీ, మైస సురేష్, పాతకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో పచ్చి రొట్టె ఎరువులు

**మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని ధర్మారం ప్రాథమిక సహకార సంఘంలో పచ్చి రొట్ట విత్తనం జనుము అందుబాటులో ఉన్నదని జమ్మికుంట వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ ప్రకటనలో తెలిపారు. జనుము, జీలుగు, పెసర, మినుము, పిల్లి పెసర సాగు చేసి 30-40 రోజులకు భూమిలో కలియదున్నడం ద్వారా నేలకు మంచి పాటు అందుతుందని అన్నారు. జనుము బస్తా 40 కిలోలు ధర రూ. 2510 గా ఉందని, జనుము బస్తాలు అవసరమున్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి భూమి విస్తీర్ణాన్ని బట్టి పర్మిట్ జనరేట్ చేసుకోవాలని సూచించారు.



**పత్తి విత్తనాల కొనుగోళ్లలో రైతులు అప్రమత్తంగా ఉండాలి...**

పత్తి పంట సాగు చేయు రైతులు పత్తి విత్తనాల కొనుగోళ్లలో అప్రమతంగా ఉండాలని అన్నారు. పత్తి ప్యాకెట్ ధర ఎమ్మార్పీ రూ. 901 లుగా ఉన్నదని, విత్తనము కొనుగోలు చేయునప్పుడు విధిగా బిల్లు తీసుకోవాలని, రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు ఎవరైనా అమ్మ జూపితే వారి దగ్గర కొనుగోలు చేయవద్దని, ఆ సమాచారాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు గాని పోలీసు అధికారులకు గాని తెలియజేయాలని కోరారు.

**ధర్మారం పిఏసిఎస్ ను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి సందర్శించారు. ధర్మారం పిఏసిఎస్ లో ఉన్న జనుము నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



### ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎక్కపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దీనికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో ఎమ్మెల్యే గా ఎన్నికై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా, మంత్రిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చే కార్యక్రమంలో ముందుండి సిఎం రేవంత్ రెడ్డి ఏఐసిసి పెద్దలకు నచ్చిన వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏలే మధుసూదన్, సోహెల్, సదయ్య, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, బొంగోని రాజయ్య, కొమురయ్య, తాండ్ర లక్ష్మణ్, కార్తీక్, గూడెపు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండపు చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వారు మంత్రి శ్రీధర్ బాబును అభినందించారు. మంత్రి శ్రీధర్ బాబు ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోడేటి భిక్షపతి, కొండపాక మనీష్, మార్కెట్ డైరెక్టర్ మిల్కూరు శ్రీనివాస్, మాట్ల రవీందర్, పెరుమాండ్ల పరుశరాములు, విష్ణుదాసు వంశీధర్ రావు, ఆడెపు శ్రీకాంత్, ధర్మల శ్రీకాంత్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అలుమల్ల సురేందర్ రెడ్డి మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతునికి తనకు గల అనుబంధాన్ని, టిడిపిలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మృతుని కుమారుడు రామకృష్ణారెడ్డి బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెన్షన్ పొందే సింగరేణి మాజీ ఉద్యోగులందరూ సిఎంపిఎఫ్ వారికి లైఫ్ సర్టిఫికేట్ అందజేయాలి

**సింగరేణి జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్**



గోదావరిఖని, ప్రభాతవార్త:

సిఎంపిఎఫ్ పెన్షన్ పొందే సింగరేణి మాజీ ఉద్యోగులందరూ ప్రతీ సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాన్ (లైఫ్ సర్టిఫికేట్) సిఎంపిఎఫ్ వారికి అందజేయాల్సి ఉంటుందని, లేకపోతే సిఎంపిఎఫ్ పెన్షన్ జనవరి నెల నుండి నిలిపి వేయబడుతుందని, ఇది ప్రతీ సంవత్సరం జరిగే విధానమని పేర్కొన్నారు. ఇటీవల సిఎంపిఎఫ్ వారు పెన్షన్ పంపిణీ భాద్యతని దన్‌బాద్ ఎస్‌బిఐ వారికి అప్పగించారని, దేశ వ్యాప్తంగా సిఎంపిఎఫ్ పెన్షనర్స్ అందరికీ పెన్షన్ పంపిణీ చేసే భాద్యతను 2023 సంవత్సరం నుంచి దన్‌బాద్ ఎస్‌బిఐ వారు చేపట్టారని తెలిపారు. ఇటీవల చాలా మంది సింగరేణి మాజీ ఉద్యోగులు లైఫ్ సర్టిఫికేట్ అందజేయక పోవటం వలన కానీ, లేదా సరిగా అందజేయక పోవటం వలన వారి నెలవారి పెన్షన్‌లు ఆగిపోయాయని, కావున ఎవరైతే లైఫ్ సర్టిఫికేట్ అందచేయని వారు వెంటనే వారు దగ్గరలోని మీ సేవా సెంటర్‌లో ఆన్‌లైన్ ద్వారా అందజేసి, అదే లైఫ్ సర్టిఫికేట్ ప్రతిని దగ్గరలోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో గానీ, జీవన్ ప్రమాణ్ కాపీ, వారి బ్యాంక్ ఖాతా (మొదటి పేజీ) కాపీని cmpf.pension@sbi.co.in ద్వారా గానీ పంపాలని, లేదా ద అసిస్టెంట్ జనరల్ మెనేజర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మోర్ బ్రాంచ్ (మెయిన్) కట్రాస్‌రోడ్డు, దన్‌బాద్ 826001 (ఝార్ఖండ్ e-mail:cmpf.pension @sbi.co.in, మొబైల్‌నెంబర్ 75420 33116 నెంబర్‌కు పంపాలని సూచించారు. పెన్షన్ గ్రీవెన్స్ గురించి సిఎంపిఎఫ్ వాట్సప్ నెంబర్ కొత్తగూడెం 9490345763, రామగుండం 98660 54594కు సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు,మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల ప్రధాన కార్యదర్శి కోరేపు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి ,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరి అంజయ్య,కొండ్ర సంతోష్ కుమార్, అమరగాని లింగయ్య గౌడ్,మైనార్టీ సెల్ జూలపల్లి మండల అధ్యక్షులు ఫకీర్ మహ్మద్,చీదురి శ్రీనివాస్, పలనాటి రవి,ముమ్మడి రవి,ఎం డి గౌస్ పాషా,నేరువట్ల రమేష్,కొమ్మ రాజేశం,దాడి కుమార్ యాదవ్, గుండా సాగర్,మేకల నారాయణ, ఆవుల సంతోష్,వేయికళ్ల శ్రీనివాస్,నేరువట్ల తేజు,రాజు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్‌భాబు జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినవేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్‌కోర్టు ముందు మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంచారు. అనంతరం ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ ఆశ్రమంకు 25 కేజీ బియ్యం అందజేసి, పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్. రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్ ముష్కే రవికుమార్, మిడిదొడ్డి వరలక్ష్మి, తాజుద్దీన్ బాబా, జవ్వాజి శ్రీనివాస్, పాత అశోక్, పద్మజ, కాదాశి శేఖర్, యాకూబ్, ఉమర్, బోయిన శ్రీనివాస్, సౌభాగ్య, శ్రీకాంత్, వెంకట్, పల్లవి తదితరులున్నారు. వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో మాజీ కౌన్సెల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుల్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ, మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ హాజరై వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి, వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిటి.స్వామి, దయానంద్ గాంధీ, నీల గణేష్, కృష్ణస్వామి, సత్యనారాయణ, నాయకులు సురేష్ తదితరులున్నారు. కొలని కవితా వెంకట రెడ్డి ఆధ్వర్యంలో సాయి సేవా సమితిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్పట్ల విద్యాసాగర్ రెడ్డి, లంబు కిషన్ రెడ్డి, బొడిగె భరత్ గౌడ్, బయ్యపు అశోక్ రెడ్డి, సమ్మి రెడ్డి, బుర్ర నరసయ్య గౌడ్ తదితరులున్నారు.

## తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని రాష్ట్రానికి మంత్రి శ్రీధర్‌బాబు ఎనలేని సేవలు

ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అలుపెరుగని శ్రామికుడు, నిత్య ప్రజా సేవకుడు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినోత్సవంని పురస్కరించుకొని కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 400 మందికి పైగా నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు అంతా కలిసి జన్మదిన కేకును కట్ చేశారు. ముఖ్య అతిథి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహాకాళి స్వామి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని విధాల కృషి చేస్తూ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి యువకులకు, విద్యార్థులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రితో మమేకమై అనేక పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబు అని, మంథని నియోజక వర్గంతోపాటు ఈ జిల్లాను, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు కాల్వ లింగస్వామి, మాదర బోయిన రవికుమార్, దీటి బాలరాజు, కొలిపాక సుజాత మల్లయ్య, ప్రకాష్, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, ముస్తఫా, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, ఎండి.యాకూబ్, దూళికట్ట సతీష్, దాసరి సాంబమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, సింహాచలం, గడ్డం శేఖర్, ఫజల్, దొంత శ్రీనివాస్, బాల రాజ్ కుమార్, కొమ్ము వేణు, దాసరి విజయ్, గౌతమ్, సతీష్, గడ్డం శీను, ఘనముక్కుల తిరుపతి, మోయిద్ సన్నీ, బాబుమియా, దశరథం, కుంట సది, తిరుపతి, రాజిరెడ్డి, ఇండ్ల ఓదెలు, కనుకుంట్ల అశోక్, ప్రవీణ్, ఆడేపు రవి, డేవిడ్ తదితరులున్నారు .

# పెద్దపల్లి వార్త

## సింగరేణి యాజమాన్య నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం సింగరేణి విశ్రాంత ఉద్యోగులు


గోదావరిఖని, ప్రభాతవార్త.




గుర్తింపు, ప్రాతినిధ్య, వివిధ కార్మిక సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంతో నిరంతర విజ్ఞప్తులు, సంప్రదింపుల ఫలితంగా హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు నిర్ణయం జరిగిందని, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ అన్నారు. సింగరేణిలో పని చేస్తున్న, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని తొందరగా ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్రాసిన వినతి పత్రం కాపీని సింగరేణి సిఅండ్ఎండి కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం వీలైనంత తొందరగా హైదరాబాద్‌లో సింగరేణిచే కార్పొరేట్ ఆసుపత్రిని ప్రారంభించి కార్మికులకు వైద్య సేవలు అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.విజయబాబు, నర్సింగరావు, బంగారి రాజయ్య, టి.ఉమాకర్, కనకయ్య, బీరయ్య, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మి నిపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, దామోదర్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల శ్రేయస్సు కోసం నిత్యం పరితపించే నేత మంత్రి శ్రీధర్‌బాబు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజల శ్రేయస్సు కోసం నిత్యం పరితపించే నేత రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకురి అవినాష్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మంత్రి శ్రీధర్ బాబు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు కీరోల్ పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. మాజీ మున్సిపల్ వైచెర్మన్ ఎల్.రాజయ్య, మాజీ మార్కెట్ వైచెర్మన్ జడల సురేందర్, మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, నాయకులు బూతగడ్డ సంపత్, తూముల సుభాష్, పాగాల శ్రీకాంత్, అమ్రేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మస్రత్, ముత్యాల నరేష్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్ పూదరి మహేందర్, దేవరాజ్, నక్క సతీష్, సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**చొప్పదండి/రామడుగు ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గుమ్లాపూర్, రామడుగు మండల పరిధిలోని గుండి రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సన జవేరియా తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టికను ఒక్కొక్కరిగా సిబ్బందిని పిలుస్తూ పరిశీలించారు. అవుట్ పేషెంట్ రిజిస్టరు లను ఇతర రికార్డులను తనిఖీచేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశుభ్రతను పరిశీలించి అన్ని వేళల క్లీన్ గా ఉంచుకోవాలన్నారు.ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రమిత వ్యాధుల రిజిస్టర్లైన రెడ్ పుస్తకము బ్లూ పుస్తకము లను పరిశీలించి అందులో అధిక రక్తపోటు షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును గమనించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గోడపై ప్రదర్శించిన చార్ట్ లో అధిక రక్తపోటు షుగర్ వ్యాధి మందుల స్ట్రిప్ ల వివరాలను పరిశీలించి వీటిని అందరూ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉచితంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్ లలో తీసుకొని వాడుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులకు మహిళలను ప్రోత్సహించి 100శాతం స్క్రీనింగ్ పూర్తి చేస్తూ రీస్క్రీనింగ్ చేయాలన్నారు. ఆపరేషన్ థియేటర్ ను ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందుల పరిశీలించారు. మొదటి కాన్పులను సిజేరియన్ చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు నిల్వచేయు ఐ ఎల్ ఆర్ ను వాటి ఉష్ణోగ్రతల మెయింటెనెన్స్ రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీవీ ఆరోగ్య కేంద్రాల పనివేళలలో ఎప్పుడు ఆన్ లో ఆరోగ్య అవగాహనకు సంబంధించిన వివరాలను ప్రసారం చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ సన జ వేరియా, గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ, గుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గ్రీష్మ, రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ స వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**-మేడిపల్లి సత్యం**

**చొప్పదండి-ప్రభాతవార్త:**



చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ నుండి చిట్యాలపల్లి వరకు 4.44 కోట్ల రూపాయల నిధులతో నిర్మించే తారు రోడ్డు పనులకు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతంగా చేపడుతున్నామని రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజక వర్గంలోని ప్రతీ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల జిల్లా కేంద్రానికి దూరం తగ్గడంతో పాటు విద్యార్థులకు, రోజువారి కూలీలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ కొట్టే అశోక్ పురం రాజేశం తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మునగాల రాజేందర్ పలువురు అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అహల్య బాయ్ హోల్కర్ జయంతి వారోత్సవాలు

**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఆర్లగొండ గ్రామంలో అహల్యాబాయ్ హోల్కర్ జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు చొప్పదండి బిజెపిరూరల్ మండలశాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి టెంపుల్ లో మహా హారతి కార్యక్రమం నిర్వహించి మహిళా సంఘాల నాయకులను సన్మానించారుమధ్యప్రదేశ్ లోని ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించినటువంటి రాణి అహల్యాబాయ్ హోల్కర్ హిందూ సమాజం కోసం ,హిందూ దేవాలయాల అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసి మహిళా సాధికారిక కోసం పనిచేసినటువంటి మొట్టమొదటి భారతీయ మహిళ రాణి అహల్యాబాయ్ హోల్కర్ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లో అన్నింట్లో ముందుండాలని రాణి అహల్యబాయి పోల్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని వారికి దిశ నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, కిట్టు గౌడ్, మాజీ ఎంపిటిసి గొల్లగట్టయ్య మధుసూదన్ రెడ్డి ఎడ్ల సురేష్ శ్రీకాంత్ పరశురాం రాజు తదితరులు పాల్గొన్నారు.



# సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

**-పనుల జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు**

**-గత ప్రభుత్వ పెండింగ్ బిల్లులను కూడా చెల్లించాం**

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంట్రాక్టర్లను ఆదేశించారు ఈ మేరకు శుక్రవారం పనుల నిర్వహణను ఆయన స్వయంగా పరిశీలించి మాట్లాడారు చొప్పదండి పట్టణంలో సెంటర్ లైటింగ్ పనులు వర్థంతంగా నిలిచిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు గత ప్రభుత్వంలో ఉన్న పిండి బిల్లులను చెల్లించామని పనులను ఎట్టి పరిస్థితుల్లో ఆపవద్దని కాంట్రాక్టర్లకు సూచించారు పనులలో వేగం పెంచాలని అన్నారు నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని చేపట్టాలని అన్నారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని అన్నారు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రజలు స్వయంగా కలవాలని కోరారు అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సంపూర్ణ సహకారాలను అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు జిల్లా అధ్యక్షులు కోరం సంజీవరెడ్డినాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ కొట్టే అశోక్ పురం రాజేశం మునగాల సుధాకర్ గుర్రం రమేష్ గౌడ్ మావురం రాములు మునియాల చందు గౌడ్ నల్ల పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం లెక్కింపు

**మల్యాల, ప్రభాతవార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలోని హుండీ ఆదాయాన్ని శుక్రవారం ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో లెక్కించారు, ఈ సందర్భంగా 24 రోజులకు గాను ఆలయంలోని 12 హుండీల లో నగదు రూ, 1 కోటి 95 వేల 392 ఆదాయం వచ్చింది. కాగా భక్తులు 44 విదేశీ కరెన్సీలను కూడా కానుకగా సమర్పించుకున్నారు.హుండీలలో ఉన్న మిశ్రమ వెండి, బంగారం ను బ్యాగులో సీలు వేసి భద్రపరిచినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీకాంత్ రావు తెలిపారు, కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్థానాచార్యులు కపిందర్, ఆలయ పర్యవేక్షణ అధికారులు సునిల్, హరిహరనాథ్, చంద్రశేఖర్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మల్యాల కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంటర్ తరగతులు

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం లోని కస్తూర్బా బాలికల పాఠశాల లో ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు నిర్వహించుటకు ప్రభుత్వం మంజూరు చేసిందని పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి తెలిపారు, ఇంటర్ మొదటి సంవత్సరం లో సైన్స్ కంప్యూటర్లో 40 సీట్లు ఉన్నట్లు, పదవ తరగతి పాసైన బాలికలు అర్హులని,అదేవిధంగా,6 వ తరగతి లో కూడా 40 సీట్లు ఉన్నట్లు పూర్తి వివరాలకు 9550710567, 96529 54685 సెల్ నెంబర్ లో సంప్రదించాలని ప్రత్యేక అధికారి స్రవంతి తెలిపారు.

# నూక పల్లిలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు

**మల్యాల, ప్రభాతవార్త:**
మల్యాల మండలం నూకపల్లిలో శుక్రవారం వ్యవసాయ శాఖ, పోలాస వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం శాస్త్రవేత్తలు రైతులకు ఈ వాన కాలంలో వివిధ పంటల సాగు పై అవగాహన కల్పించారు, వంటలు మార్పిడితో రైతులకు ప్రయోజనాలపై వివరించారు,ఆయిల్ ఫామ్ సాగు, చీడల నివారణ,సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, శాస్త్రవేత్తలు సాయినాథ్, బలర్నా, ఏ ఈఓ శ్రీనివాస్,ఏఎంసీ డైరెక్టర్ జలంధర్,రాజలింగం,అనంత రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండల కేంద్రంలో చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు, డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల భూమి పూజ బోయినిపల్లి మండలంలోని కోరేం, బూరుగుపల్లి, తడగొండ గ్రామాలలో భూమి పూజ ఆయా గ్రామాల లబ్ధిదారులతో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భీమ జయశీల, మార్కెట్ కమిటి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, తడగొండ మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, సత్తయ్య, నర్సయ్య, వెంకటేష్ అంజయ్య, లక్ష్మణ్, కేశవరెడ్డి, రఫిక్, మండల నరేష్, గుడి



శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శులు, గ్రామ అధికారులు, హౌసింగ్ ఏఈ, మార్కెట్ కమిటి డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీ.జే ఎఫ్ జర్నలిస్ట్ రజతోత్సవ సిల్వర్ జూబ్లీ సంబరాలను విజయవంతం చేయాలి

**ములుగు, మే 29, ప్రభాతవార్త :**
ఈ నెల 31వ తేదిన హైద్రాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ అడిటోరియల్ లో జరిగే తెలంగాణ జర్నలిస్ట్ స్టేట్ ఫోరం(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ వేడుకల ను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కేంద్రంలో టీయు డబ్ల్యూజే(హెచ్ 143) జర్నలిస్టు యూనియన్ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇసుక కొనేదె ఇల్లు కట్టేదె

(పరకాల ప్రభాత వార్త)

సామాన్యులు ఇసుక కొనేదెట్ల.. ఇల్లు కట్టేదె? అనే పరిస్థితి నెలకొన్నది. సామాన్యుడి సొంతింటి కలకు ఇసుక ధరలు అడ్డుపడుతున్నాయి. టన్ను ఇసుక దొడ్డు రకం రూ.1600, సన్నరకం రూ.1800కు విక్రయిస్తున్నారు.ఇసుక ధర ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో రూ.6500 రూ.7000 వరకూ పలుకుతున్నది. గతంలో మాదిరిగా ఇసుక రవాణా చేయకుండా అధికారులు పెద్ద ఎత్తున ఆంక్షలు విధించడంతో మార్కెట్‌లో ఇసుకకు తీవ్ర కొరత ఏర్పడింది. ఒకవేళ సైప్లె పెరిగినా డీడీ, డీజిల్ ఖర్చులు, టోల్ చార్జీలు, రవాణా ఖర్చులు అన్నీ కలుపుకుంటే టన్ను ఇసుక రూ.2,000లోపు విక్రయించే అవకాశం లేదని రవాణాదారులు చెప్తున్నారు. ఇసుక కు రూ.1,600 చెల్లించి ఇసుక కొనుగోలు చేసినా ఇంటికి చేరేసరికి రవాణా చార్జీలు కలుపుకుంటే అదికూడా రూ.2,000కు తక్కువ ఉండే అవకాశం లేదని తేల్చి చెప్తున్నారు. మొత్తమ్మీద అక్రమాలను అరికట్టే పేరుతో ఇసుకపై ప్రభుత్వం చేసిన ప్రయోగం వినియోగదారులపై గుదిబండగా మారిందనడంలో సందేహం లేదు.అనుమతులు లేని డంపులువాగుల నుంచి ఇసుక అర్ధరాత్రి పట్టణానికి రవాణా అవుతున్నా పోలీసు అధికారులు కాని, సంబంధిత మైనింగ్ అధికారులు గాని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు ప్రాంతంలో, మమత కాలనీ తదితర ప్రాంతాల్లో ఇసుక డంపులు ఎలాంటి అనుమతులు లేకుండా



చేస్తున్నప్పటికీ స్థానిక అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకుంటేనే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చనే వాదనలు నిర్మాణదారుల నుంచి వినిపిస్తున్నాయి.ఆకర్షిస్తున్న లాభంఏ వ్యాపారం చేయాలన్నా.. భారీగా పెట్టుబడులు పెట్టాలి. .నిర్మాణాలు పెరిగిపోవడంతో ఇసుక దందావైపు అడుగులుపరకాల మున్సిపాలిటీతో పాటు ఆయా మండలాల్లో ప్రధానంగా నిర్మాణరంగం ఆగకుండా దూసుకుపోతోంది. వందల సంఖ్యలోనే భారీ భవనాలు కడుతున్నారు. ఇళ్లు, వ్యాపార సముదాయాల నిర్మాణాలకైతే లెక్కేలేదు. దీంతో ఇసుక తోడేసుకునే వారికి వరంగా మారింది. ఏ నిర్మాణమైనా ఇసుక లేనిదే పని కాదు. దీన్నే అవకాశంగా మలుచుకుని చాలా మంది ఈ దందాలోకి దిగుతున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులుగా చెలామణి అవుతున్న వారితో పాటు చోట మోట నాయకులు, కార్యకర్తలు ఈ దందాలను దర్జాగా నిర్వహిస్తున్నారు.

## వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్వతంత్ర హోదా కల్పించాలి

వలిగొండ మే 30 ప్రభాతవార్త:

మండ్నలలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు స్వతంత్ర హోదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిష్కారం నాగరాజు,మచ్చ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర మంత్రికి ఘన సత్కారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటి,వాణిజ్య,పరిశ్రమల అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీదర్ బాబును యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు వినయ్ ఘనంగా సత్కరించారు.మంత్రి జన్మదినం సందర్భంగా శుక్రవారం కలిసి శాలువతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి అందరికి ఆదర్శ ప్రాయుడు అని కొనియాడారు.

## తక్కువ బస్సులు ఎక్కువ ప్రయాణికులు

### తక్కువ బస్సులు ఎక్కువ ప్రయాణికులు

### మహాలక్ష్మి పథకంతో కిటకిటలాడుతున్న బస్సులు

(పరకాల ప్రభాత వార్త)

ఆర్టీసీ బస్సుల్లో మహిళా మణులకు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ౖ పథకం ద్వారా రోజుకు వందల సంఖ్యలో మహిళలు ప్రయాణం చేయడంతో బస్సులు తక్కువగా నడపడం ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో బస్సుల్లో ప్రయాణికులతో బస్సు కిక్కిరిసిపోయి ఇబ్బందులు పడుతూ ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం ప్రభుత్వం కల్పించిన బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ఆర్టీసీ అధికారులు ఉన్న బస్సులను ఎక్కువ శాతం పట్టణ ప్రాంతాలకు నడుపుతున్నారు. దీంతో పరకాల నుండి హన్మకొండ వెళ్లే మార్గానికి ఎక్కువ బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు ప్రయాణించడం వల్ల ఒక్కొక్క బస్సుల్లో కాలు పెట్టే స్థలం లేక ప్రయాణికులు బస్సు సీట్లనే కాకుండా బస్సులో నిలబడి ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. మహిళలు ఎక్కువ ప్రయాణం చేయడంతో పురుషులు డబ్బులు పెట్టి టికెట్ తీసుకుని కూడ బస్సుల్లో సీట్లు లభించక ఒక్కొక్కసారి బస్సుల్లో నిలబడి ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి



వస్తుందని పురుషులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఎక్కువ ప్రయాణించే మార్గాలకు బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు ఇబ్బందులకు కలగకుండ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మహాలక్ష్మి ౖ పథకంతో బస్సుల్లో మహిళలు ప్రయాణించేటప్పుడు రోజు సీట్ల కోసం గొడవలు చేసుకోవడం సాధారణంగా జరుగుతుంది. ఈ విషయం అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం ఆర్టీసీకి ఆదాయం వస్తుందని చూస్తున్నారు తప్ప ప్రయాణికుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని ప్రజలు పేర్కొంటున్నారు. మహాలక్ష్మి ౖ పథకంతో బస్సుల్లో ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని అత్యవసర పరిస్థితుల్లో బస్సులలో చాలామంది మహిళలు పురుషులు సైతం కాలు పెట్టని స్థలం లేకున్న ఇబ్బందులు పడుతూ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు దూర ప్రాంతాలకు అధిక బస్సులను నడిపిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు సర్వే చేసి ఎక్కువ ప్రాంతం ప్రయాణించే రూట్ లకు ఎక్కువ బస్సులు నడపాలని ప్రయాణికుల ఇబ్బందులను తొలగించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### పరకాల ఏసీపి సతీష్ బాబు



పరకాల మే 30 (ప్రభాత వార్త)

నకిలీ విత్తనాలు ఎవరు విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల ఏసీపీ సతీష్ బాబు హెచ్చరించారు. శుక్రవారం పరకాల పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో ఉన్న బిల్ బుక్స్‌ను, స్టాక్ రిజిస్టర్లతో పాటు నిల్వ ఉన్న విత్తనాలను ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆమోదం తెలిపిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. రైతులు కూడా తాము తీసుకున్న విత్తనాలకు, ఎరువులకు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తన డీలర్లకు విత్తనాలు పర్మిషన్ ఉన్న కంపెనీ నుంచి మాత్రమే తీసుకోవాలన్నారు. సీడ్ లైసెన్స్ కొనుగోలు దారులకు కనిపించే విధంగా పెట్టాలని, ధరల పట్టిక రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు. ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మితే చర్యలు తప్పవన్నారు.రైతులు సైతం విత్తనాల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఐ క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సాయి ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ.

"శాయంపేట,మే 30,(ప్రభాతవార్త



)శాయంపేట మండల కేంద్రంలోని సాయి ఎరువుల దుకాణంను మండల వ్యవసాయ శాఖ అధికారి గంగా జమున ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయి ఎరువుల దుకాణంలోని ఇన్వాయిస్ బుక్స్,పిసీలు,బిల్ బుక్స్,స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే సీడ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోపడతాయని హెచ్చరించారు.విత్తన కొనుగోలు సమయంలో రైతులకు రసీదులు తీసుకొని భద్రపరచుకోవాలని అన్నారు.ప్రతి విత్తనాలు ప్రభుత్వం సూచించిన ధరకు మాత్రమే అమ్మాలని ప్రతి రైతుకు బిల్లు ఇచ్చి వాటిపై సంతకం తీసుకోవాలని సూచించారు. రోజు వారీగా ఎరువుల నిల్వను మండల వ్యవసాయ శాఖ అధికారికి సమర్పించాలని తెలిపారు. రైతులందరూ రిజిస్టర్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు.

## ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ని కలిసిన ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్

మే 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వరంగల్ 1 డిపో ను సందర్శించిన కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ ని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర , జోనల్ , రీజినల్ , డిపో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం తో స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ డిపో అభివృద్ధికి ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమాన్ తో పాటు వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిఆర్ఎం కె. భానుకిరణ్, వరంగల్ 1 డి ఎం అర్పిత పాల్గొనగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర, జోనల్, రీజినల్, డిపో కమిటీ నాయకులు గడ్డం తిరుపతి , బట్టు స్వామి ,అనిత మేడం , ఆర్. ప్రసాద్ , సుదర్శన్ , బిక్షపతి, ఆర్ కె స్వామి, ఏ. మురళి, కె. భద్రయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

మే 30, ప్రభాతవార్త,



హన్మకొండ టౌన్ :నేడు 31. 5. 2025 న శనివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటన లో తెలియజేశారు. హన్మకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయిన వోలు, పర్వతగిరి, సంగ్నే, ఖిలా వరంగల్, హ నుమకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరి యు వరంగల్, హను మకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ అభిప్రాయాలను. సలహాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మంథనిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మంథని ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు మంథని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా రక్తదానం నిర్వహించారు .అలాగే పండ్ల పంపిణీ కూడా చేసారు.ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం మరియు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్ ఆధ్వర్యంలో మంథని మాత శిశు హాస్పిటల్ లో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. బిసి సెల్ అధ్యక్షుడు ఐలి శ్రీనివాస ఆధ్వర్యంలో దత్తాత్రేయ గుడిలో పూజలు చేయడం నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని



సురేష్, లైసెట్టి రాజు, టి. రాజు, మంథని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎన్.ఎస్.యు.ఐ డివిజన్ అధ్యక్షులు సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలీ ప్రసాద్, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఒడ్నల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిట్టుపల్లిలో ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో ఘనంగా రాష్ట్ర ఐటీ శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను బిట్టుపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు చల్ల ప్యాకెట్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు, గువ్వల రాజమల్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు భగత్, కాసు రాజు, తోట మల్లయ్య, పోగుల లక్ష్మయ్య, పోగుల బుచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ త్రీలో మంత్రి జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56 వ జన్మదిన వేడుకలు రామగుండం3 జీఎం కార్యాలయ ఆవరణలో (ఐఎన్టియుసి) బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లం శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం నిర్విరామంగా పనిచేస్తు న్నారని కొనియాడారు. ఫిట్ సెక్రటరీ తోట రవికుమార్ మాట్లాడుతూ సింగరేణి యజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్ట్ కార్మికులకు5000/ రూపాయల బోనస్ ఇప్పించిన ఘనత శ్రీధర్ బాబు ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎం కమిటీ మెంబర్ టీ మల్లికా, సెంట్రల్ కమిటీ మెంబర్స్, జ్యోతి, లావణ్య, వేద,మమత, పోచయ్య మరియు వివిధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శ్రీ మడేలేశ్వర స్వామి జాతరకు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డిని ఆహ్వానిస్తూ శుక్రవారం ఆయన నివాసంలో పెద్దపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షుడు బొడ్డుపల్లి రామ్మూర్తి ఆహ్వాన పత్రికను అందజేశారు. రజక కుల సంఘం అధ్యక్షులుగా నియమిత్కులెన బొడ్డుపల్లి రామ్మూర్తిని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం, ఓబీసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, గర్రెపల్లి నారాయణస్వామి, పర్స సమ్మయ్య, గాదె రంజిత్ రెడ్డి, బెజ్జంకి దిలీప్, రాపర్తి గోపి, బొడ్డుపల్లి శ్రీనివాస్, గుడికందుల సాయి, సందీప్ తదితరులున్నారు.

## 83 కెనాల్‌ను పర్యవేక్షించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని

మంథని రూరల్ ప్రభాతవార్త:



83 కెనాల్ ను సందర్శించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని శుక్రవారం ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా మంథని మండలంలోని మైది పెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోగల ఎస్సారెస్పీ డి 83 కెనాల్ లో పూటిక తీత పనులను పర్యవేక్షి ంచారు. పనులను పరిశీలించి అనంతరం కూలీలతో వారు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కాలువ వెంబడి ఉన్నటువంటి జంగల్ కటింగ్ పూటకితీత పనులను పూర్తి చేయాలని టెల్ ఎండ్ వరకు రైతుల పొలాలకు నీరు అందించే విధంగా ఉపాధి హామీ కూలీలు పూర్తిగా సిల్టును తొలగించాలని తెలిపారు. ఈ పనిలో సుమారుగా 100 మంది కూలీలు పనిచేశారు. వారి వెంట మండల పంచాయతీ అధికారి శేషయ్య సూరి ,మండల ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమాధికారి పెనుకుల సదానందం ,జూనియర్ ఇంజనీర్ జే రాజేశం, టెక్నికల్ అసిస్టెంట్ సారమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, ఫీల్డ్ అసిస్టెంట్ మొగిలి, కూలీలు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజి రెడ్డి,రాజా కుమారి పెళ్లి రోజు సందర్భంగా నాగేపల్లి, రత్నపూర్ గ్రామాల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు సింగరేణి యువబలసభ్యులులు అందజేశారు.అనంతరం మిరియాల రాజి రెడ్డి యువసేన సభ్యులు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడి సాధించిన గొప్ప నాయకుడు మిరియాల రాజిరెడ్డి అని, ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయమన్నారు. అలాగే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం,మిరియాల రాజి రెడ్డి యువసేన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి, విరగొని సంతోష్,రాజశేఖర్ రెడ్డి,శ్రీకాంత్ రావు ,గండి శ్రీనివాస్ ,చంద్ర శేఖర్, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సూర సమ్మయ్య, సూర సంతోష్‌లు సైతం రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు పంపారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్, జనరల్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ వీరగోని శ్రీనివాస్, మంచిర్యాల బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ ను ఢీకొన్న ట్రాక్టర్...

### - చికిత్స పొందుతూ యువకుడు మృతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామ శివారు కాకతీయ కెనాల్ వద్ద బైకును ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ధర్మరాజుపల్లికి చెందిన యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన గాజె అంజి(20) వ్యవసాయ కూలీగా జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. గురువారం సాయంత్రం హుజురాబాద్ లోని వారసంతకు వచ్చి తిరిగి, రాత్రి బైక్ (ఏపి 15 ఏఈ 9644)పై వెళ్తుండగా పెద్దపాపయ్యపల్లి శివారులో కాకతీయ కెనాల్ వద్ద అతివేగంగా, అజాగ్రత్తగా ఓవర్ టేక్ చేస్తున్న ఏపి 15 బిబి 7694 నెంబరు గల ట్రాక్టర్ బైక్ ను బలంగా ఢీకొట్టింది. మోటర్ సైకిల్ పై నుంచి ట్రాక్టర్ వెళ్లడంతో అంజి తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారమివ్వగా, అంజిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11 గంటలకు మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ట్రాక్టర్ డ్రైవర్ పై దర్యాప్తు ప్రారంభించినట్లు టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు.

# మల్లన్న సన్నిధిలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

ఓదెల ప్రభాతవార్త:

పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి



ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటి ఈసీ పరిశ్రమల ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి , మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన సంద ర్భంగా మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు సీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు, పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయుఆరోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండా లని మంత్రి శ్రీధర్ బాబు, మన ప్రియతమ నాయకులు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు ,ఎంపీ వంశీ నాయ కత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చందా లని కోరుకున్నారు కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్గా ఉండి ఉద్యమకారుల అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చడంలో శ్రీధర్ బాబు పాత్ర కీల్నక అని అన్నారు జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కష్టపడ్డ ఉద్యమకారులు అందర్నీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పలకల కరుణాకర్ రెడ్డి , చింతకుంట వెంకటరెడ్డి , అనుకూరి పురుషోత్తం రెడ్డి , పెద్దిరెడ్డి రాజిరెడ్డి , పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి , మొగిలి పోచమల్లు , కొమురయ్య , లింగమూర్తి , సదయ్య , రాజయ్య , మద్దూర్ రాజయ్య , మద్దూర్ కొమురయ్య , మొగిలి సంపతి , అనీలు , పిల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి లోని మహాత్మా జ్యోతిబాపూలే పురుషుల డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశం కోసం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎలగొండ రాధాకిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలనుకునే విద్యార్థులు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ ఆన్లైన్ మెమోతో పాటు కులం, ఆదానికి సంబంధించిన సర్టిఫికెట్లతో జూన్ 6 లోపు కళాశాలలో సమర్పించాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చుకోవాలని ఆయన సూచించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన యెకిన్ పూర్ గ్రామం లో జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ 2000 -2001 ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. 24 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు అంతా చేరి చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం గురు వులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్వరూప,వినయ మని, మ్యాదరి రాజేందర్, ఎస్ రాకేష్,వల్లెం రమేష్, బద్ది భాస్కర్, ఎల్లాల రాజేష్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంది

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నా భిన్నం చేస్తుందని న్యాయ మూర్తి డాక్టర్ టి.శ్రీనివాస రావు అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో వరల్డ్ నో టొబాకో డే, న్యాయ విజ్ఞాన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి టి.శ్రీనివాస్ పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాల్లో వినియోగించడం నిషేధించిందని, అందుకే ప్రతి సంవత్సరం పొగాకు, ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారని, పొగాకు వినియోగాన్ని తగ్గించుకుంటూ పోవడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పొగాకును వాడడం వల్ల భవిష్యత్తు తరాలకు నష్టాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజూల తదితరులున్నారు.

## కొనసాగుతున్న పోచమ్మ విగ్రహ ప్రతిష్ట

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా వేద పండితుల సమక్షంలో శుక్రవారం ఉదయం మంగళ వాయిద్య పూర్వ గంగా సేకరణ ,యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్య హవా నం, అంకురార్పణ, చేశారు రక్షబంధనం, పంచక్షర్య, వాస్తు క్షేత్రపాలక, సప్త మాత్రిక, సర్వతోభద్ర మండల ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, జలాది వాసము తోపాటు మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఆకారపు సదానంద చారి, డాక్టర్ కే సతీష్, కనికిరెడ్డి సదానందం, సూరి, అనిల్ పరమేశ్వర్ మల్లేశం రాజయ్య నరసయ్య తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పద్ధతులను పాటిస్తున్న ఓసిపి 3 మెనేజర్

### టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

ఓసిపి 3 మెనేజర్ గనిలో రక్షణను పర్యవేక్షి ంచే మైనింగ్ సిబ్బంది లేకుండానే బొగ్గు ఉత్పత్తి కోసం తప్పుడు పద్ధతులను పాటిస్తున్నారని, ఈ చర్యలను టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ తీవ్రంగా ఖండిరచారు. భోజన విరామ సమయంలో సూపర్వైజర్లు లేకుండానే పనులు నిర్వహించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన తెలిపారు. అధికోత్పత్తి సాధన కోసం ఉన్నతాధికారుల వద్ద తమ వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడం కోసం భోజన విరామ సమయంలో యంత్రాలను నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. భోజన విరామ సమయంలో మైనింగ్ సూపర్వైజర్లను భోజనం చేయాలని విశ్రాంతి కేంద్రాలకు పంపించి, భారీ యంత్రాలను నడిపిస్తున్నారని తెలిపారు. ఆ సమయంలో అనుకోని విధంగా ఏదైనా ప్రమాదం జరిగి యంత్రానికి ముప్పు వాటిల్లినా, మైనింగ్ సిబ్బందిదే బాధ్యతగా పేర్కొనడం అధికారుల కర్కశ వైఖరికి నిదర్శనమని తెలిపారు. అధికారులే నేరుగా కార్మికులతో పనులు చేయిస్తున్నారని, ఉత్పత్తి సాధిస్తే వారి గొప్పగా చెప్పుకుంటున్నారని, ఏదైనా దురదృష్టకరమైన సంఘటన జరిగితే మైనింగ్ సిబ్బందిని బాధ్యుల్ని చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గత పద్ధతులకు భిన్నంగా అధికోత్పత్తి సాధన, క్రమశిక్షణ పేరిట వేధింపులకు గురి చేయటం మానుకోకుంటే టిబిజికెఎస్ పక్షాన ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. గనిలో పని స్థలాలు సక్రమంగా లేవని, భారీ యంత్రాలు నడిచే రోడ్ల వెంట వచ్చే దుమ్మును అరికట్టడానికి తగినన్ని వాటర్ ట్యాంకర్లు వినియోగించడం లేదని ఆరోపించారు.కొన్ని గ్రేడర్లు, డోజర్లు, షవల్స్ లో ఏసి మిషన్లు పనిచేయడం లేదని అయినప్పటికీ కార్మికులతో బలవంతంగా, బెదిరించి పనులు చేయిస్తున్నారని ఆయన అన్నారు. ఓసిపి3 లో పనిచేస్తున్న చాలామంది కార్మికులు ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీల సంబంధిత వ్యాధులకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. రక్షణకు ప్రాధాన్యత ఇవ్వకుండా పనులు చేయించడం వలన సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

వెల్గటూర్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మెరకు వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ సర్పంచ్ లు,ఏఎంసి డైరెక్టర్స్, మాజీ ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, మండల యూత్ కాంగ్రెస్, బీసీ సెల్, ఎస్సి సెల్ నాయకులు, సోషల్ మీడియా, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుల్లకోటలో పౌర హక్కుల దినోత్సవం

ఎండపల్లి-ప్రభాతవార్త:

మండలంలో పౌరహక్కులపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండేలా గ్రామంలోని పౌరులకు అవగాహన కల్పిస్తూ శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నారు ఈకార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై కులవివక్ష, అంటరానితనం, తదితర హక్కుల గురించి వివరించనున్నారు కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని సూచించనున్నారు, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఒక ప్రకటనలో కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త:



స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీధర్ బాబు పేరుతో పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక నంది విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే వారు మాట్లాడుతూ శ్రీధర్ బాబు తన మంత్రిత్వ శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తుండడంతో ఐ టీ విభాగంలో చాలామంది యువకులకు ఉపాధి లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, జక్కు రవీందర్, వేముల రాజేష్, చేపిటిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, రంగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**-ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు జిల్లా కలెక్టర్‌తో కలిసి మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే**

గంగాధర,ప్రభాత వార్త:





గంగాధర మండలంలోని 33 గ్రామాలకు చెందిన 721 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతితో కలిసి మంజూరి పత్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది అని ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, ఒక్క గంగాధర మండలంలోనే 721 మంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాము అని తెలిపారు. వీరికే కాకుండా చొప్పదండి నియోజకవర్గం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయడానికి కృషి చేస్తాము అని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందజేశారు.రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాము అని అన్నారు.సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎవరైనా మామూలు అడిగితే మా దృష్టికి తీసుకురండి, లేదా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయండి అని సంక్షేమ పథకాలు అందించడంలో అవినీతికి తావు లేదు చూస్తాం అని చెప్పారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెట్టింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం 44 కిలోల వరకు తూకం వేసి రైతులను నిండా ముంచింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. గంగాధర మండలంలో 2018 లో బిఆర్ఎస్ ప్రభుత్వం 2483 మంది రైతులకు రూ.17 కోట్ల 82 లక్షల రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 5744 మంది రైతులకు రూ. 48 కోట్ల రుణమాఫీ చేసింది. బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు రుణమాఫీ కాలేదని ప్రజలను మభ్యపెడుతున్నారు అని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోని ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రారంభించి వదిలేసిన ఓటీల నిర్మాణాల పనులను పూర్తి చేయిస్తున్నాం.నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి కోనసీమగా మార్చుతాము.కుల మతాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది.అతి త్వరలోనే గంగాధర మండలంలో డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తాము అని అన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ...చొప్పదండి ఎమ్మెల్యే చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయనిజిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీ దృష్టిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, హౌసింగ్ పీడీ గంగాధర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ తిరుమల్ రావు, ఏఎంసీ చైర్ పర్సన్ రజిత, తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి,సంక్షేమ, సుపరిపాలన సాధ్యం

**- ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండలం నాగులపల్లి, చీమల పేట,తేలు కుంట గ్రామాల్లో శుక్రవారం రూ.95,00,000/ లక్షల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను లబ్దిదారులకు అందించి ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గ్రామాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదలకు రోడ్లు, డ్రైనేజీలు,రక్షిత మంచినీటి పథకాల విస్తరణ వంటి పనులను చేపడుతున్నట్లు తెలిపారు.గతంలో ఇచ్చిన హామీ మేరకు వివిధ సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్టు చెప్పారు.సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శక పాలన అందించడం జరుగుతుందని తెలిపారు.గతంలో బీ ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో రైతులు దగాపడ్డారని,తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి వడ్ల సెంటర్లలో ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు జరపడం వల్ల రైతులకు మేలు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గందు సంజీవ్,పుల్లూరి వేణుగోపాల్ రావు,బొజ్జ శ్రీనివాస్,బొద్దుల లక్ష్మణ్,దారబోయిన నర్సింగ్ యాదవ్,కొమ్ము పోచాలు,ఎంపీడీవో పద్మజ,ఎంపీ ఓ అనిల్ రెడ్డి, కందుకూరి అంజయ్య,తొంటి మధుకర్,గొట్టం హనుమంత రెడ్డి,బొట్ల వెంకటేష్,మంద లక్ష్మణ్,స్వామి, బుచ్చయ్య,తిరుపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు సర్టిఫికేట్లు ప్రధానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

కాలనీలోని మంజు అబాకస్ వేదిక్, మ్యాథ్స్ అకాడమీ ఆధ్వర్యంలో అబాకస్ సమ్మర్ క్యాంప్ లో శిక్షణను పూర్తి చేసుకున్న చిన్నారులకు వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వినూత్న తరహాలో అకాడమి కార్యనిర్వాహకురాలు మంజుల నేతృత్వంలో ఆశ్రమ వృద్ధుల చేతుల మీదుగా సరిఫికెట్లను ప్రదానం చేయించారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యనిర్వాహకుడు దయానంద్ గాంధీ, ఆశ్రమ బాధ్యులు పిటి స్వామి, సత్యనారాయణ, సత్తయ్య, ఫౌండేషన్ బాధ్యులు మానస తదితరులు ఉన్నారు.

## అడవుల పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత

**-ఎఫ్ ఆర్ ఓ శ్రీహరి ప్రసాద్**

వీర్నపల్లి ప్రభాత వార్త:



పర్యావరణ పరిరక్షణ అడవుల సంరక్షణ ప్లాస్టిక్ రహిత సమాసమాజం ప్రజలందరి బాధ్యత అని సిరిసిల్ల ఎఫ్ఆర్ఓ శ్రీహరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం రోజు వీర్నపల్లి మండలం భూక్య తండా గ్రామం రాశి గుట్ట తండాలో ప్రపంచ పర్యావరణ వారోత్సవ వేడుకలలో భాగంగా ప్లాస్టిక్ రహిత దినోత్సవం పురస్కరించుకొని రాశి గుట్ట తండా పరిధిలో గల అడవిలో ఉన్న ప్లాస్టిక్ కవర్లను అన్నీ శాఖల అధికారులతో కలిసి తొలగించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ శ్రీహరి ప్రసాద్ మాట్లాడుతూ గాలి నీరు,వాయు కాలుష్యాన్ని నిర్మూలించాలని అడవులను సేద్యం కొరకు నరక రాదని అటవి సంపదపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎమ్మార్వో ముక్తార్ పాషా, ఇంచార్జి ఎంపీడీఓ వాజిద్,ఎస్ ఐ ఎల్లయ్య గౌడ్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మోహన్ లాల్,అంజలి,స్ట్రైకింగ్ ఫోర్స్ సెక్షన్ ఆఫీసర్ భూ లక్ష్మి … , వీర్నపల్లి ఎఫ్ ఎస్ ఓ రంజిత్ కుమార్,అల్మాస్ పూర్ ఎఫ్ ఎస్ ఓ పద్మాలత,గొల్ల పల్లి ఎఫ్ ఎస్ ఓ లు సకరం నాయక్, శ్రావణ్ కుమార్,ఎఫ్ బి ఓ ఖలీమ్,సతీష్, శ్రీకాంత్,కిరణ్,బెస్ క్యాంప్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి, ప్రభాతవార్త :



ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, ఓటమి గెలుపుకు నాందిగా పరిగణించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత నెల రోజులుగా జరుగుతున్న సిపిఎల్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. నెల రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో చొప్పదండి పట్టణంలోని 13వ వార్డు, నాలుగో వార్డ్ జట్లు ఫైనల్కు రాగా, ఫైనల్ 13వ వార్డు జట్టు విజయం సాధించి విన్నర్ కప్పును గెల్చుకుంది. విన్నర్ జట్టుకు తో పాటు 20 వేల ప్రైజ్ మనీ ను, రన్నర్ కప్పు తో పటు పదివేల పారితోషికాన్ని నాలుగో వార్డ్ జట్టు గెలుచుకుంది. ఈ పోటీలను గత నాలుగు సంవత్సరాలుగా పట్టణంలోని భద్రాద్రి క్రికెట్ టీం నిర్వహిస్తూ వస్తుంది. ముగింపు కార్యక్రమంలో బహుమతులను ఎస్ వి జె సి కళాశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు మొలిగాల చందు నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ కొట్టె అశోక్ పురం రాజేశం మునగాల చందు మునగాల సుధాకర్ గౌడ్ మచ్చ రమేష్ నిర్వాహకులు మరిమడ్ల రాజిరెడ్డి, సందీప్, శ్రావణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్ నుంచి మంచిర్యాలకు వెళ్తున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పెద్దపల్లి ప్రగతి నగర్ వద్ద బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష, నాయ కులు బండారు శ్రీనివాస్ గౌడ్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, బిఆర్ఎస్, తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## కంచర్ల గ్రామంలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్

వీర్నపల్లి ప్రభాత వార్త:



కంచర్ల గ్రామాన్ని ఆరోగ్య గ్రామంగా మార్చే బాధ్యత గ్రామ ప్రజల అందరిది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్ అన్నారు మండలంలోని కంచర్ల గ్రామంలో ఫీవర్ సర్వే డాక్టరు సరియు అంజుమ్ అధ్వర్యంలో నిర్వహించారు ఈ సర్వేను కంచర్ల మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్ శుక్రవారం రోజు సందర్శించి గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిని జ్వరాలతో ఇబ్బంది పడుతున్న ప్రజల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని గ్రామాన్ని జ్వరాలు లేని ప్రజా ఆరోగ్య గ్రామంగా తీర్చాలని ఆకాంక్షి ంచారు. గ్రామస్తులు స్వీయ పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పట్టించాలని వైద్యులు ఇచ్చే సూచనలు పాటిస్తు ఆరోగ్య గ్రామంగా మార్చే వ్యక్తిగత బాధ్యత గ్రామస్తుల అందరిపై ఉంటుందని గ్రామస్తులను కోరారు కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఇందిర,ఎం ఎల్ హెచ్ పి స్నేహ,ఏ ఎన్ ఎం రుతు,ఆశ వర్కర్లు ఉన్నారు

# బిఆర్ఎస్,బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం చేసుకొని ప్రజలను మోసగిస్తున్నారు.

### .కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంలో చీలికలు మొదలై సైక్యత లోపించిందని,బిఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను రాష్ట్ర ప్రజలకు గమనిస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ అన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.సిరిసిల్ల ప్రాంతంలో ఎంతో అభివృద్ధి చేశానని,రాష్ట్రానికే సిరిసిల్లను ఐకాన్ గా నిలిపానని గొప్పలు చెప్పుకునే కేటీఆర్ తన సొంత ఇంట్లో జరిగే దానిపై మాట్లాడకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. బిఆర్ఎస్ ను బీజేపీ లో కలపడానికి కుట్రలు జరగాయని స్వయంగా కవితనే చెప్పడం వెనుక నిజామా లేకపోలేదు అని అన్నారు.బీజేపీ నుండి బిఆర్ఎస్ లోకి రావడానికి ఎక్కువ మొత్తంలో డబ్బులు ఆశించారని బీజేపీ నేతలపై సైతం కవిత ఆరోపణలు చేశారని తెలిపారు.బీజేపీ,బిఆర్ఎస్ చీకటి ఒప్పందంపై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో తేటతెల్లం చేసింది అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాట్లాడిన మాటలను బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు నిజమని ఇప్పుడు నిరూపించాయి అని అన్నారు.ఏసీబీ నోటీసులకు బయపడి ఎమ్మెల్యే కేటీఆర్ అమెరికాకు పారిపోయిండు అని అన్నారు.బీజేపీ,బిఆర్ఎస్ చీకటి ఒప్పందంలో భాగంగానే సిరిసిల్లలో బీజేపీ తరపున రాణి రుద్రమ పోటీ చేసింది అని ప్రజలు గమనించాలన్నారు.గత పది సంవత్సరాల నుండి బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు ఒకటే అనడానికి నిదర్శనం ఇది అని తెలిపారు.రెండు పార్టీలు తోడు దొంగలై రాష్ట్రాన్ని భ్రష్ట పట్టించాయి అని అన్నారు.పది సంవత్సరాలు దోచుకున్నది చాలక ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు అని అన్నారు.ప్రజా పాలన అందిస్తున్న మా నాయకులకు బాసటగా నిలిచి ప్రజలకు అండగా ఉండాలి కానీ,అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని స్పష్టం చేశారు.ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని మీరు,కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద అసత్య ఆరోపణలు చేయడం తగదని అన్నారు.అనాటి నుండి ఈనాటి వరకు ప్రజా సంక్షేమామే ధ్యేయంగా పనిచేసమే తప్పా మీలాగా చిల్లరమాల్లరాగా వ్యవహరించలేదు అని అన్నారు.రాష్ట్ర ప్రజానీకం బిఆర్ఎస్,బీజేపీ పార్టీల చీకటి ఒప్పందన్నీ ఎండగట్టాలన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు,లింగాల భూపతి,కటకం రాజు,సత్తు శ్రీనివాస్ రెడ్డి,సామల గణేష్,గుగ్గిల శ్రీకాంత్,మిరల శ్రీనివాస్ యాదవ్, గౌడ్,పర శురాములు,శంకర్,కిషన్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం తాడూరు,గోపాలరావు పల్లె, ఒబులాపూర్,మండేపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు తాసిల్దార్ జయంత్ కుమార్,మండల అధ్యక్షుడు జల్గం ప్రవీణ్ కుమార్ లతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేరాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి తపన అని పేర్కొన్నారు.ఇంటి నిర్మాణాలకు పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తుందని,ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని తెలిపారు.లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేగంగా చేపట్టి సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు తోడుగా ఉంటుంది

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు గోగుల రమేష్ కూతురు మూడు రోజుల క్రితం మృతి చెందగా శుక్రవారం రోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు శ్రీరాం నాయక్,తిరుపతి, వీర్నపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, పిట్టల లింబాద్రి,తిప్పవరం భాస్కర్, భూక్య తులసి రాం, ఎల్లయ్య,బండి మహేందర్ గడ్డం దేవయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## కానరాని విద్యుత్ సిబ్బంది ప్రమాదాలు జరిగిన పట్టించుకోరా

### ప్రాణాలు పోతే తప్ప సమస్యను చూడరా

### ప్రజలే విద్యుత్ వైర్లు సరిచేయాలా

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా మారుమూల వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తండా గ్రామంలో గడిచిన మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఎర్రగడ్డ తండా అడవి పదిర గ్రామానికి వెళ్లే త్రి ఫెజ్ కరెంట్ వైర్లు క్రింద భూమిపై పడిపోవడం తో ఎర్రగడ్డ తండా గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు సిబ్బందికి మూడు చెప్పిన వైర్లు సరిచేయక పోవడంతో గ్రామస్తులే వైర్లు గుంజుతున్న వైనం, ప్రమాదాలు జరిగే వరకు విద్యుత్ శాఖ అధికారులు గ్రామ ఎల్పర్ లైన్ మెన్ పంటించుకోరా అని ప్రశ్నిస్తున్నారు గ్రామంలో సమయానికి అందుబాటులో ఉండి పనులు చేసే వారిని నియమించాలని ప్రజలు అంటున్నారు పోల్స్ ఎక్కి వైర్లు ప్రజలు సరిచేసుకోనే సమయంలో ప్రమాదాలు జరిగితే ఎవ్వరు బాధ్యులని రైతు విష్ణు నాయక్ అంటున్నాడు

## రాష్ట్ర మంత్రికి ఘన సత్కారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటి,వాణిజ్య,పరిశ్రమల అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు వినయ్ ఘనంగా సత్కరించారు.మంత్రి జన్మదినం సందర్భంగా శుక్రవారం కలిసి శాలువతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి అందరికి ఆదర్శ ప్రాయుడు అని కొనియాడారు.



## వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్వతంత్ర హోదా కల్పించాలి

వలిగొండ మే 30 ప్రభాతవార్త:

మండలంలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు స్వతంత్ర హోదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిప్యూటీ డి యం ఎస్ హెచ్ ఓ అంజయ్య కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా కేటాయించినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తున్నారని, మరొక డాక్టర్ ను వలిగొండకు డిప్యుటేషన్ పై పంపించారన్నారు. గతంలో ఇదే రకంగా డిప్యుటేషన్ లపై పంపించడం జరిగిందని పేరుకు మాత్రమే డాక్టర్లని, వారిని వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పుతున్నారని వెంటనే డిప్యూటేషన్లను రద్దుచేసి వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్,సిహెచ్ఓ, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్వీపర్, నైట్ వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వం అధికారులు స్పందించి వెలువర్తి ఆసుపత్రి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కలుకూరి ముత్యాలు, వేముల అమరేందర్, నాయకులు వేముల నాగరాజు,మచ్చ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్వతంత్ర హోదా కల్పించాలి

వలిగొండ మే 30 ప్రభాతవార్త:

మండలంలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు స్వతంత్ర హోదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిప్యూటీ డి యం ఎస్ హెచ్ ఓ అంజయ్య కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా కేటాయించినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తున్నారని, మరొక డాక్టర్ ను వలిగొండకు డిప్యుటేషన్ పై పంపించారన్నారు.అధికారులు స్పందించి వెలువర్తి ఆసుపత్రి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కలుకూరి ముత్యాలు, వేముల అమరేందర్, నాయకులు వేముల నాగరాజు,మచ్చ భాస్కర్ తదితరులు ఉన్నారు.